— చలికాలానికి స్టాకు ఇప్పుడే వచ్చింది —
పులన్
స్వెట్టర్స్ * షర్టర్స్
డ్రాయర్స్
రంగురంగుల డిజైన్లలోను, షేడ్‌లలోను
పురుషులకు, స్త్రీలకు, పిల్లలకు సరిపోయేవి దొరుకును
బుల్‌చంద్ అండ్ కో
"సిల్కు-వ్యాలెస్", ఆబిడ్ రోడ్
(Khan & Sons) ఫోన్ : 4288

Regd. No. H-534
4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

By APPOINTMENT TO HIS EXCELLENCY
The Governor of Andhra
జి. పుల్లారెడ్డి
నేతి మిఠాయి వ్యాపారం
ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్,
హైదరాబాద్-(ఆం. ప్ర)
హా. ఆ : కర్నూలు
దయచేసి ఎల్లప్పుడూ మా మిఠాయిలనే వాడండి
(Siraj) Phone No: 5506

సంపుటి 4 హైదరాబాదు ఆదివారం 5-10-1958 సంచిక 96

ఆంధ్ర ప్రాంతంలో అపరిమితంగా బియ్యం ధరల పెరుగుదల

నాల్గు జిల్లాలలో 900 మిల్లుల మూసివేత

15 వేల టన్నుల ధాన్యం ఇతర ప్రాంతాలకు తరలింపు

హైదరాబాద్, అక్టోబర్ 4

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో గత సెప్టెంబర్ 30 వ తేదీనాటినుంచి 900 బియ్యం మిల్లులు మూసివేయబడిన ఫలితంగా, ఈనాల్గుజిల్లాలలో ఇప్పుడు బియ్యంబస్తా (120 సేర్లు) ధర 6 నుంచి 8 రూపాయలవరకు పెరిగిపోయింది.

సాధారణంగా ఈ జిల్లాలలో ప్రతి యేడు 8 లక్షల 50 వేల టన్నుల బియ్యం ఎగుమతికి లభిస్తుంది.

గత సెప్టెంబరు 16 వ తేదీన కేంద్ర అహారశాఖ ఈ జిల్లాలలోని సుమారు 900 మిల్లులలో సిల్వగా ఉన్న వడ్లు, బియ్యం పూర్తిగా అప్పు చేస్తూ ఉత్తర్వులుజారీ చేసింది. అందుకు నిరసనగా ఈ జిల్లాలలోని బియ్యం మిల్లులన్నీ మూసి వేయబడినవి.

భారత ప్రభుత్వ ఆహారశాఖ జాయింట్ సెక్రెటరీ మూడవ వంతు మిల్లులలోని ధాన్యం అప్పుకు మాత్రమే ఉత్తర్వు జారీ చేసి తక్కిన 600 మిల్లులను ఈ ప్రాంతం అవసరాలు తీర్చటం కోసం వదిలేశారు.

ప్రభుత్వ ఉత్తర్వుకు నిరసనగా 300 మిల్లులు వెంటనే మూసివేయబడినవి మిగతా 600 మిల్లులు సెప్టెంబర్ 30 నాడు మూసివేయబడినవి. అందుచేత చిల్లర అమ్మకం దారులకు ధాన్యం సరఫరా ఆగిపోయి ధరలు పెరిగినవి

కృష్ణా జిల్లా కలెక్టరు నేడు విలేఖరులతో మాట్లాడుతూ ధరలను మామూలు స్థాయికి తగ్గించటానికి ప్రభుత్వం సర్వప్రయత్నాలు ప్రయత్నించగలదనిహామీ ఇచ్చారు. గ్రామంలో వడ్లు, బియ్యం కావలసినంత ఉన్నాయని ఆయన అన్నారు.

స్థానిక మార్కెట్‌కు బియ్యం సరఫరా తగ్గిపోవటానికి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వే కారణమని మిల్లర్లు అంటున్నారు. కాని సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 8 వరకు ప్రైవేటు వ్యక్తులు కాకినాడ కేంద్ర రైల్వేలు ఈ జిల్లాలనుంచి 15 వేల టన్నుల బియ్యం బయటకు తీసుకొని వెళ్ళారని

రైల్వే అధికారులు తెల్పిన దానిని బట్టి ప్రైవేటు కాకినాడ నగరపు రోజుకు 600 టన్నుల బియ్యం ఎగుమతి చేయబడుతున్నదని తెలుస్తున్నది.

ఆంధ్ర వాణిజ్య మండలి వారు రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి టెలిగ్రాములు పంపి "అహార సమస్య"ను పరిష్కరించటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

తూర్పు జర్మనీతో వాణిజ్యాభివృద్ధికి అవకాశాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

న్యూఢిల్లీలో తూర్పు జర్మనీ రాయబార కార్యాలయంలో వాణిజ్య సలహాదారు శ్రీ రెన్నిపన్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ భారతదేశం, తమ దేశం మధ్య వాణిజ్యం 20 కోట్లవరకు అభివృద్ధిపరచటానికి అవకాశ మున్నదని అన్నారు.

ముఖ్యమంత్రి గృహం వద్ద కాపలాదారుని ఆత్మహత్య

హైదరాబాదు. అక్టోబరు 4

ముఖ్యమంత్రి అధికార నివాస గృహమైన "గ్రీన్‌లాండ్స్" భవనం వద్ద సాయుధ కాపలా పోలీసుగా పని చేస్తున్న తడ్లపల్లయ్య అనే అతను ఈ నెల 2వ తేదీ రాత్రి తుపాకి పేల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఎడతెగని గృహచ్ఛిద్రాలు, వాటి వల్ల కలిగిన మానసిక క్షోభ అతని ఆత్మ హత్యకు కారణాలై ఉండవచ్చునని అనుకుంటున్నారు

ఆత్మ హత్య చేసుకొన్న రాత్రి 9 గంటలకు మల్లయ్య పనిలో ప్రవేశించాడు. అయితే, అప్పుడే ఇంట్లో ఏదో పేచీ జరగటం వల్ల మనిషి చాలా చికాకుగా ఉన్నట్టు కనిపించాడు. కొద్ది నిమిషాల్లో అతడు గార్డు రూమ్‌లోకి వెళ్ళి, దానికి చేరువలో ఉన్న పిట్ట గోడపై కూర్చొని, గుండ్లతో నింపబడిన తుపాకిని తన ఛాతిపై గురి పెట్టి, కాలితో ట్రిగ్గర్ నొక్కాడు. ఇది జరిగిన ఉత్తర క్షణంలోనే అతడు మరణించాడు.

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సమస్య

డిసెంబర్ నెలాఖరు నాటికి కమిటీ నివేదిక సమర్పణ

బొంబాయి, అక్టోబర్ 4

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల సంఘం ఈ సంవత్సరాంతం నాటికి తనపనిని పూర్తిచేయగలదని తాను అభిప్రాయపడుతున్నానని కేంద్ర సమాచార ప్రసారమంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడిక్కడ ప్రెస్ గిల్డు ఆఫ్ ఇండియా వారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సభలో అన్నారు.

వేతనాలసంఘం చాలాకష్టపడి పని చేస్తున్నదని, సాధ్యమైనంతత్వరలో తమ నివేదికను సమర్పించటానికి ప్రయత్నిస్తున్నదని డాక్టర్ కేస్కర్ అన్నారు

నివేదికను సమర్పించటానికి నిర్దేశించబడిన గడువును మరికొంతకాలం పొడిగించవలసిరావటం వేతనాల సంఘం వారు ప్రభుత్వాన్ని కోరారని వెల్లడిస్తూ, డాక్టర్ కేస్కర్ ఇలాఅన్నారు: "మీరు వారికి మరికొంతకాలం అవధి ఇవ్వాలని నేను అనుకుంటున్నాను. తాము గైకొనబోయే నిర్ణయాలు వివాదాలకు దారితీయనివిగా ఉండేటట్టు చూడటం తమబాధ్యత అనే దృష్టియాన్ని దృష్టిలో పెట్టుకొని వారు పనిచేస్తున్నారు."

పత్రికా ప్రతినిధులతో గవర్నర్ ఇష్టాగోష్ఠి

హైదరాబాద్, అక్టోబర్ 4

రాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ్ నేడు ఈరోజు సాయంకాలం రాజభవన్‌లో స్థానిక పత్రికా ప్రతినిధులతో స్నేహపూర్వకమైన రాజకీయేతర విషయాలపైన సుమారు ఒక గంటసేపు ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు

జరంథంలో గవర్నర్ టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక శ్రీ రస్తోగీతో జరిపిన సంభాషణలో కూడా సాధారణ సమస్యలు కార్యదర్శి శ్రీ డి. వి. రామానుజాచారి ప్రస్తావించారు. స్థానిక పత్రికా ప్రతినిధులకు పరిచయం చేశారు.

చర్చల సందర్భంలో గవర్నర్ తాను ఆంధ్రప్రదేశ్‌లో ఆదిలాబాద్ తప్ప మిగిలిన అన్ని జిల్లాలు పర్యటించానని, త్వరలోనే ఆదిలాబాదు జిల్లాను కూడా సందర్శించనున్నామని చెప్పారు. వివిధ జిల్లాల పర్యటన సందర్భంలో తాము దర్శించిన అనేక దేవాలయాలలో శిల్పాన్ని గవర్నర్ చాలా ప్రశంసించారు. ప్రత్యేకించి యదగిరి, లేపాక్షి, రామప్ప, కాకతీయ దేవాలయాలు తమను బాగా ఆకర్షించినవని గవర్నర్ తెలిపారు.

గజ్వేల్ ఉపఎన్నిక: ఐదుగురి పోటీ

నామినేషన్ పత్రాలు దాఖలు

హైదరాబాద్, అక్టోబర్ 4

గజ్వేల్ ద్విసభ్య నియోజక వర్గంలోని జనరల్ సీటుకు జరుగనున్న అసెంబ్లీ ఉపఎన్నికకుగాను నేడు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారితోసహా ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు.

సవరించబడినఓటర్ల జాబితాప్రకారం గజ్వేల్ నియోజకవర్గంలో 1,03,480 మంది ఓటర్లుఉన్నారు. పోలింగ్ కేంద్రాలు 108. నవంబర్ 2 వ తేదీన ఓటింగ్ జరుగుతుంది. అక్టోబర్ 6 వ తేదీన నామినేషన్‌పత్రాల పరిశీలన జరుగుతుంది.

నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలుఇవి: (1) శ్రీ ఆర్. నరసింహారెడ్డి (కాంగ్రెస్) (2) శ్రీ రాజారెడ్డి (స్వతంత్ర); (3) శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు) (4) శ్రీ భూమాజీ (స్వతంత్ర); (5) శ్రీ ఎమ్. వీరయ్యచౌదరి (స్వతంత్ర)

క్రిందటిసారి జరిగిన ఎన్నికలలో గజ్వేల్ నియోజకవర్గంలోని జనరల్ సీటుకు ఎన్నుకోబడిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారి ఎన్నికకు చెల్లదని ఎన్నికల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ఖాయంచేయటంవల్ల ఈ ఉపఎన్నిక జరుగుతున్నది. అప్పట్లో రెబర్యుడు సీటుకుకూడా కాంగ్రెస్ అభ్యర్థి (శ్రీ బి. ముత్యాలరావు) ఎన్నుకోబడ్డారు. వీరిద్దరిఎన్నికకు చెల్లనేరదని ఓడిపోయినవారి ప్రత్యర్థులు ఒక ఎన్నికల పిటిషన్‌ను దాఖలుచేశారు.

ఎన్నికల ట్రిబ్యునల్ ఎన్నికల పిటిషన్‌ను విచారించి, క్రిందటిసారి జరిగిన ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చినది. ఈ తీర్పుకు వ్యతిరేకంగా, శ్రీ నరసింహారెడ్డి, శ్రీ ముత్యాలరావు హైకోర్టుకు అప్పీలుచేశారు. హైకోర్టు శ్రీ ముత్యాలరావున్నిక చట్టరీత్యా మేరకు, శ్రీ నరసింహారెడ్డి ఎన్నికమాత్రమే చెల్లదని తీర్పునిచ్చినది.

క్రిందటిసారి ఒకేసారి ఎన్నికలలో శ్రీ నరసింహారెడ్డికి వ్యతిరేకంగా ఇప్పుడు మళ్ళీ నామినేషన్లు దాఖలుచేసిన శ్రీయుతులు ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, భూమాజీ పోటీచేసిఓడిపోయారు.

వార్తాచర్చలు

వార్సా, అక్టోబర్ 4

ఫార్మోజాసమస్య పరిష్కారానికి గాను చర్చలుజరుపుతున్న అమెరికా చైనా రాయబారులు తమ అరవ సమావేశాన్ని నేడిక్కడ ప్రారంభించారు.

పనికూనపై ఆపరేషన్

ఫార్లోవిల్, ఫ్రాన్స్, అక్టోబర్ 4

గంట క్రితమే పుట్టిన పనికూనపై డాక్టర్లు విజయవంతంగా ఆపరేషన్ చేశారని నేడిక్కడ తెలిసినది.

ఈ సంఘటన గత గురువారం రాత్రి జరిగినది. జీన్‌జియా కోవిక్ అనే ఈ బిడ్డ జీర్ణకోశంలో ఏదో లోపంతో పుట్టినదట. వెంటనే ఆపరేషన్ చేసి ఆ లోపం తొలిగిస్తేనే కాని బిడ్డజీవించదని డాక్టర్లు నిర్ణయించారు.

ఆపరేషన్ చేసినతర్వాత బిడ్డ ఆరోగ్యం ఎంత తృప్తికరంగా ఉండాలో అంత తృప్తికరంగా ఉన్నదట.

మధ్య ప్రదేశ్ మంత్రి వర్గంలో మార్పులు

ముఖ్యమంత్రి సూచన

ఉజ్జయిని, అక్టోబర్ 4

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్ నాథ్ కట్జూ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ మంత్రి వర్గంలో మార్పులు చేయాలని తాము ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకు మించి ఆయన మరేమీ చెప్పనన్నారు.

మరో 1000 మంది అమెరికన్ సైనికుల నిష్క్రమణ

బీరుట్, అక్టోబర్ 4

లెబనాన్‌లోని వెయ్యిమంది అమెరికన్ సహాయక సైనికులు ఈ రోజున ఒక నౌకలో ప్రెసిడెంట్ హేవన్‌కు ప్రయాణమై వెళ్ళారు. వీరు వెళ్ళిన తర్వాత లెబనాన్‌లో ఇంకా 5,900 అమెరికన్ సైనికులు ఉంటారు.

వారన్, అక్టోబరు 4

ఆస్ట్రేలియా, కార్మికులలో పర్యటించి ఫెంచి ప్రధాని వాల్లెస్ ఢిల్లీకి తిరిగి వచ్చారు.

జపాన్‌లో రాష్ట్రపతి పర్యటన సమాప్తి

సపరివారంగా స్వదేశానికి ప్రయాణం

టోక్యో, అక్టోబర్ 4

జపాన్‌లో వారంరోజులు అధికార పర్యటన ముగించుకొని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సపరివారంగా నేడిక్కడినుంచి స్వదేశానికి బయల్దేరివెళ్ళారు.

బయల్దేరి వెళ్ళే ముందు ప్రధాని శ్రీ నొబుసికే కిషి రాష్ట్రపతి విమానాశ్రయంలో కర్తవ్యంగా ప్రసంగిస్తూ, జపాన్ నుంచి ఆసియా దేశాలు నేర్చుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయని రాష్ట్రపతి అన్నారు.

తమ పర్యటన ముగించుకొని స్వదేశానికి బయల్దేరే ముందు రాష్ట్రపతి ఈ రోజున కడపటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాగా అలసిపోయినప్పటికి రాష్ట్రపతి ముఖంలో చిరునవ్వు మాత్రం మాయమవలేదు.

బయల్దేరి వెళ్ళే కొద్దిసేపు ముందు రాష్ట్రపతి టోక్యోలో అన్నిటికంటె పెద్దదైన పాపులో కొన్ని వస్తువులు కొనుక్కోటానికి వెళ్ళినప్పుడు రాష్ట్రపతికి ప్రజలు ఘనస్వాగత మిచ్చారు.

వివిధ వస్తువులను అమ్ముటానికి విడిగా శాఖలు కలిగి ఉన్న ఈ పాపులోకి వెడుతున్నప్పుడు రాష్ట్రపతి మధ్య మధ్య ఆగి జాపనీస్ స్త్రీలతోను బాలికలతోను మాట్లాడారు. మధ్యాహ్నంపూట రాష్ట్రపతి టోక్యోలోని అత్యంత రమణీయమైన ఇంపీరియల్ గార్డెన్స్‌లో అనేక మంది భారతీయులను కలుసుకున్నారు.

జాతీయ దుస్తులను ధరించి ఇక్కడి భారతీయులందరూ వరుసలో వెళ్ళి రాష్ట్రపతి శుభాకాంక్షలను అందుకున్నారు. రాష్ట్రపతి ఇంకా ఇప్పటికీ శ్రమతో బాధపడుతున్నారని ఆయన హృదయంలో సత్యుడొకడు తెలిపాడు. అయినప్పటికీ రాష్ట్రపతి పడికం కాలంగా అనేక కార్యక్రమాలను ప్రదర్శనకు తీసుకున్నారు.

ఇక్కడి భారత రాయబారి కార్యాలయంలో జరిగిన విందు ముగిసిన వెంటనే రాష్ట్రపతి అతిథిభవనానికి వెళ్ళిపోయారు.

స్థానిక భారతీయులకు విందు జరిపే ముందు రాష్ట్రపతి కొంచెంసేపువిశ్రాంతి తీసుకుంటారు. ఈ రోజు రాత్రికిజపాన్ ప్రధాని శ్రీ నొబుసికే కిషి రాష్ట్రపతి గౌరవార్థం విందు ఏర్పాటుచేసే అధికార విందులో ఆయన హాజరవుతారు

తమ కార్యక్రమాన్ని ముగించే ముందు ఈ లోపల రాష్ట్రపతి ఆకస్మాత్తుగా టోక్యో పశ్చిమాన ఉన్న తేన్‌వోజీ దేవాలయాన్ని దర్శించారు. ఈ చోట భారత జాతీయ సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలు భద్రపరచబడి ఉన్నాయని ప్రతీతి

1945 ఆగస్టు 18 వ తేదీన ఫార్మోజాలో ఒక విమానం కూలిపోగా దానిలో ప్రయాణం చేస్తున్న నేతాజీ మరణించాడని జాపనీస్ అధికారులు చెప్పారు.

సుభాస్ అస్థికలు కల్గియున్నదని చెప్పబడే పగోడా వద్దకు వెళ్ళేముందు రాష్ట్రపతి తమ పరివారాన్ని వెనకనే ఆపి వేశారు ఒక్కరే మెల్లగా వెళ్ళి ఆ స్మారక చిహ్నం ముందు 5 నిమిషాల సేపు మౌన ప్రార్థనలు చేశారు.

తర్వాత రాష్ట్రపతి దేవాలయం పూజారులను కలుసుకున్నారు. సుభాష్ బోస్ అవశేషాలను జాగ్రత్తగా కాపాడుతున్నందుకు వారికి రాష్ట్రపతి కృతజ్ఞతలు తెలిపి వాటిపై ఉంచటానికిగాను పూలు ఖరీదు చేయటానికి తాత శొమ్ము విరాళంగా ఇచ్చారు.

దేశంలో ఐదు ఫార్మసీల స్థాపన

రష్యన్ నిపుణులచే హైదరాబాద్‌లో స్థల పరిశీలన

హైదరాబాద్, అక్టోబర్ 4

రష్యా సహాయంతో భారత దేశంలో నిర్మింపబడనున్న 5 ఫార్మసీలను ఎక్కడెక్కడ నెలకొల్పాలనేది నిర్ణయించటానికి స్థల పరిశీలన చేస్తూ దేశమంతా పర్యటిస్తున్న రష్యన్ నిపుణులు ముగ్గురు హైదరాబాద్‌లో తమమూడు రోజుల పర్యటన నేడు పూర్తిచేశారు.

ఈ ఐదు ప్రాజెక్టులు ఇవి: 1. ఆంటిబయాటిక్స్ ప్రాజెక్టు 2. సింథెటిక్ మందుల ప్రాజెక్టు 3. ఫైటో కెమికల్ ప్రాజెక్టు 4. శస్త్ర చికిత్సా పరికరాల ప్రాజెక్టు 5. గ్రాండులర్ ప్రాజెక్టు. వీటి నిర్మాణానికి సుమారు 80 కోట్ల రూపాయలు ఖర్చుకాగలవు.

రష్యా ఉప మంత్రి శ్రీ ట్రాబ్‌డే అనే అతను, డిర్రియా కోవ్‌స్కీ, ఇట్‌కోన్ అనే మరి ఇద్దరితో కూడుకొన్న ఈ ప్రతినిధి వర్గం ఇక్కడ గడిపిన మూడు రోజులలో పాంతీయ కిసెల్ లేబొరేటరీని, ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌ను, ఐడియోకెమికల్ సింథెటిక్ డ్రగ్స్, హైదరాబాదు స్టార్చ్ ప్రాడక్ట్స్ సంస్థలను దర్శించారు.

ఈ త్రిసభ్య ప్రతినిధి వర్గం ఈ రోజున రాష్ట్ర వ్యవసాయ మంత్రి అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో పాల్గొని ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ ఐదు ప్రాజెక్టులలో నుంచి ఒకటి నెలకొల్పే విషయమై రాష్ట్ర ప్రతినిధులతో సంభాషణలు జరిపారు.

దేశ పర్యటనపూర్తిచేసినతర్వాత వీరు ఏయే ప్రాజెక్టును ఎక్కడ నెలకొల్పాలన్నది నిర్ణయిస్తారు.

ప్రపంచ ద్రవ్య నిధి సమావేశం

అనేక ముఖ్య నిర్ణయాలు గైకొనబడే అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

రానున్న సోమవారంనాడు ఇక్కడ ప్రధాని నెహ్రూ పౌర భోజనోత్సవం చేయనున్న ప్రపంచ ద్రవ్య నిధి సమావేశం 1944 లో బ్రెట్‌వుడ్‌లో జరిగిన సమావేశం తర్వాత మళ్ళీ అంతటి ముఖ్యమైన సమావేశం అయితీరుతుందనే విషయం నిస్సందేహం.

బ్రెట్‌వుడ్ సమావేశం ఫలితంగా రెండేళ్ళ తర్వాత అంతర్జాతీయ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటు చేయబడినవి

వివిధ దేశాల ఆర్థిక వర్తకులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్‌లు, అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు ఆరురోజులపాటు జరిగే వార్షిక సమావేశాలలో పాల్గొనటానికి ఇక్కడికి వస్తున్నారు ఆసియాలో ఇలాంటి సమావేశం జరగటం ఇదే తొలిసారి ఈ సమావేశాలు అక్టోబర్ 10 శుక్రవారం వరకు సాగుతాయి

వారం రోజులక్రితం ఇండియాకు వచ్చిన ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యూగిన్ బ్లాక్ ప్రస్తుతం కాశ్మీరులోకూడా ఈయన ప్రశంసిస్తారు. అంతేకాక ప్రపంచ బ్యాంకుకు అనుబంధంగా అంతర్జాతీయ అభివృద్ధి సంఘాన్నొకటిని స్థాపించాలని విశ్రాంతి తీసుకుంటున్నారు, ఈయన నేడు ఢిల్లీకి బయలుదేరి రానున్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి అధ్యక్షుడు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పర్‌జాక్ బ్రిన్ మూడు రోజుల క్రితమే ఇక్కడికి వచ్చారు అంతర్జాతీయ ఆర్థిక సంస్థ అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ ఎస్. గార్నర్ నిన్న రాత్రి ఇక్కడికి వచ్చారు.

అమెరికా ఖజానా శాఖ కార్యదర్శి రాబర్టు బి. అండర్సన్ వచ్చారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి కోటాలను పెంచాలని కూడా ఈయన ప్రతిపాదిస్తారు. అంతేకాక ప్రపంచ బ్యాంకుకు అనుబంధంగా అంతర్జాతీయ అభివృద్ధి సంఘాన్నొకదానిని స్థాపించాలని



లక్ష్మీనగర్ బస్తీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. ముత్తయ్యగారు తయారు చేయించిన గాంధీ విగ్రహాన్ని గాంధీ జయంతినాడు హైదరాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ జైస్వాల్ ఆవిష్కరించారు.

శ్రద్ధగా చూడండి !!
రేపటి పత్రికలలో ఇదే చోట చిన్న
ఒక ముఖ్యమైన వార్త కోసం వేచి ఉండండి
(Khan & Sons)

పసరా, దీపావళి పండుగలకు
చీరలు సంతరమే స్త్రీకి సొగసు !
పట్టు చీరలిచ్చు పంతి సొగసు !!
ధర్మవరం పెద్దగుడూరు, బెనారస్ పట్టు చీరలు
ఎంచుకొనుటకు దయచేయండి
ధర్మవరం సిల్క్ హౌస్
అబిడ్స్ బజారు, సికింద్రాబాదు
(Publicity Arts)

దసరా కొరకు, క్రొత్త క్రొత్త రకములలో
కోయంబత్తూరు, బెంగుళూరు, కంచి చీరలు మరియు
రేయన్, ఉలన్, బిన్నీ సూటింగ్సు వగైరా వచ్చినవి
విజై సేల్సు ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్సు
సుల్తాన్‌బజార్, హైదరాబాద్
(A. A.) ఫోన్: 5427

విళంబినామ సంవత్సరం

ఆదివారం, అక్టోబర్ 5, 1958
భాద్రపద బహుళ సప్తమి
సప్తమి వ॥ 1-26
ఆర్ద్ర తె॥ 4-57
వర్జ్యం ఉ॥ 12-14 మె॥ 1-55 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్‌మెంట్ 4950

ఆదివారం, అక్టోబర్ 5, 1958

యు. పి. ఐ. భవితవ్యం

బకాయిలు చెల్లించని కారణంగా పోస్టల్ అధికారులు టెలిప్రింటర్ లైనులను తీసివేయటంతో యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వ్యవహారాలు అత్యంత ఆందోళనకరంగా పరిణమించినవి.

దేశంలో గల రెండే రెండు జాతీయ వార్తా సంస్థలలో ఒకటైన యు. పి. ఐ. మూసివేయబడటం జరిగితే - అట్టి విషమ పరిస్థితి ఏర్పడినదనటంలో సందేహం లేదు - దాని వల్ల పత్రికా ప్రపంచంలో తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని చెప్పక తప్పదు.

స్వాతంత్ర్యోద్యమానికి చేయూత నివ్వాలనేఉద్దేశంతో 28 సంవత్సరాల క్రితం యు. పి. ఐ. ని స్థాపించారు. నాటి నుంచి నేటివరకు ఈ వార్తా సంస్థ వ్యాపార దృక్పథంతో గాక, జాతీయోద్యమాలను బలపరచి, జాతీయ ప్రయోజనాలకు దోహదం చేయాలనే ఉన్నతాశయంతో కృషిచేస్తూ వచ్చినది. ఆదినుంచీ ఇటువంటి ఉన్నత ఆదర్శాలతో పని చేయటం వల్లనే యు. పి. ఐ. అచిరకాలంలోనే పత్రికల ఆదరాభిమానాలను చూరగొన్నది; శాఖోపశాఖలుగా దేశమంతటా విస్తరించినది. దేశం మొత్తం మీద ఇప్పుడు 26 యు.పి.ఐ. టెలిప్రింటర్ కేంద్రాలు ఉన్నవి. పెద్ద పత్రికలు దాదాపు అన్నీ యు. పి. ఐ. సర్వీసును తీసుకుంటున్నవి. ఇంతేగాక, సుమారు 50 దినపత్రికలు కేవలం ఈ సంస్థపైనే ఆధారపడుతున్నవి. ఈ వార్తా సంస్థలో దాదాపు 600 మంది వర్కింగ్ జర్నలిస్టులు పనిచేస్తున్నారు.

యు.పి.ఐ. ని మామూలు వ్యాపార సంస్థగా జమకట్టి, అది ప్రస్తుతం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి పట్ల నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శించటం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు, జాతీయ ప్రయోజనాలదృష్ట్యా నేమి, పత్రికా వ్యవస్థలో వస్తున్న, రానున్న మార్పుల దృష్ట్యా నేమి, యు పి ఐ ప్రస్తుత విషమ పరిస్థితి నుంచి బైటపడి చిరకాలం నిల్దొక్కటం అవసరం. ప్రస్తుత ధోరణులు బట్టిచూస్తే, ఇక ముందు చిన్న చిన్న ప్రాంతీయ పత్రికలు ఎక్కువ ప్రాధాన్యం వహిస్తాయని స్పష్టం కాక మానదు. ఇప్పుడున్నవి తప్పిస్తే, భారీపత్రికల యుగం అంతరించినట్లే తోస్తున్నది. బహుశా ఇక ముందు చిన్న పత్రికలే కాని, పెద్ద పత్రికలు స్థాపించ బడకపోవచ్చు. స్వాతంత్ర్య సముపార్జనానంతరం ప్రాంతీయ భాషలు అధిక ప్రాధాన్యం వహించటం దృష్ట్యా చూస్తే, ఇది సహజ పరిణామమే. ప్రజాస్వామ్యంలో అట్టి ప్రాంతీయ పత్రికలు ఎక్కువగా స్థాపించబడటం, అవి నిర్భీతంగా నిత్యంత వాంఛనీయ మనటం నిర్వివాదం. ఏవో కొన్ని తప్పిస్తే, చిన్న పత్రికలన్నీ చౌకగా అందించే యు పి ఐ. సర్వీసు పైనే ఆధారపడుతున్నవి. అందుచేత, యు. పి ఐ ని మూసివేయటం జరిగితే, ప్రస్తుతం దానిపై ఆధారపడుతున్న చిన్న పత్రికలు కూడా మూసివేయబడే ప్రమాదం ఏర్పడటమే కాకుండా, కొత్త పత్రికల స్థాపనకు తీవ్ర ఆటంకం కూడా ఏర్పడి తీరుతుంది. ఈ దృష్ట్యా చూస్తే, యు. పి. ఐ. మూసివేత దేశంలో పత్రికా పరిశ్రమ అభివృద్ధికే తీవ్ర ప్రతిబంధకంగా పరిణమించవచ్చును. ఇంతకంటె ప్రమాదకరమైన విషయం ఏమిటంటే యు. పి. ఐ. తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోలేక పోతే ఇక రంగంలో ఒకే ఒక వార్తాసంస్థ ఉంటుంది. దేశంలో ప్రభుత్వ సబ్సిడీతో నిర్వహింపబడే వార్తా సంస్థ ఒకే ఒకటి ఉండటం, దానిపై పత్రికలన్నీ ఆధారపడటం అత్యంత అవాంఛనీయం. పత్రికలకు ఇట్టి ఆపద తటస్థించకుండా చూడటం అత్యవసరం. అందుచేత కేంద్ర ప్రభుత్వం యు.పి. ఐ. ని ఒక జాతీయ సంస్థగా భావించి, అది ప్రస్తుతం దివాళా స్థితిలో ఉండటానికి కారణాలేమిటో విచారించి, దానిని ఒక కార్పొరేషన్‌గా పునర్వ్యవస్థీకరించటానికి తగు చర్యలు గైకొనవలసి ఉన్నది.

మాస్కోలో భారతీయ విజ్ఞాన నిధులు

లండన్, అక్టోబరు 3

విదేశాలతో స్నేహాన్ని, వైజ్ఞానిక సంబంధాలనూ పెంపొందించు కొనటానికి కృషిచేసే సోవియట్ సంఘాలు భారత సోవియట్ వైజ్ఞానిక సంబంధ సంస్థల ఆహ్వానం మీద కొందరు ప్రముఖ భారతీయ సంస్కృత భాషా విశారదులు, భారతీయ భాషలలో ప్రత్యేక కృషిసలిపిన కొందరు పెద్దలూ ఉన్న ఒక జట్టు మాస్కో చేరిందని సోవియట్ వార్తాసంస్థయిన టాస్ ప్రకటించింది.

వివిధ భారతీయ విశ్వవిద్యాలయాలకుచెందిన ఆచార్యులు డా॥ రాఘవన్, డా॥ శర్మ, డా॥ అర్షి ప్రభృతులు ఆ జట్టులో ఉన్నారు.

ఈ పై విద్యావేత్తల జట్టు మాస్కో లెనిన్ గౌడ్, టామ్‌స్కీటు కేంద్రాలలో విద్యాబోధ యెలా జరుగుతున్నదీ పరిశీలిస్తూ 8 వారాలపాటు పర్యటిస్తుందని కూడా టాస్ సంస్థ వెల్లడి చేసింది.

భారతదేశానికి ప్రపంచ బ్యాంక్ సహాయం

జర్మనీ పాటాపై బోన్‌లో చర్చలు

బోన్, అక్టోబర్ 3

జర్మనీ ఆర్థిక మంత్రిత్వ శాఖాధికారులతో యూరప్‌లోని భారత ఆర్థిక కమిషనర్ జనరల్ నాయకత్వం వహించిన భారత ప్రతినిధి వర్గం నేడిక్కడ చర్చలు ప్రారంభించినదని ఆర్థికమంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు

భారత దేశం తన రెండవ ప్రణాళికను విజయవంతంగా అమలు జరపటానికిగాను ప్రపంచ బ్యాంక్ ఇవ్వనున్న 86 కోట్లడాలర్ల ఋణంలో జర్మనీ వాటాపై చర్చలు జరుగుతున్నవని ఆయన వెల్లడించారు

జబల్‌పూర్, అక్టోబరు 3

ఈ మధ్యజరిగిన సిహోరా పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్‌కు 8 స్థానాలూ, స్వతంత్రులకు 8 స్థానాలు లభించాయి.

సిహోరా జబల్‌పూర్‌కు 80 మైళ్ళ దూరంలో ఉంది.

టి.బి. సీళ్ళ అమ్మకం ఉద్యమం

జయప్రదం చేయాలని గవర్నర్ శ్రీ సచార్ ఉద్బోధ

హైదరాబాద్, అక్టోబరు 3

టి.బి సీళ్ళ అమ్మకం ఉద్యమం జయప్రదం కావాలంటే మానవ కారుణ్య దృష్టి అవసరమనీ, ఈ కారణంచే అందరు ప్రజలు ఉద్యమం కావాలనీ, ప్రజా సహాయ, సహకారాలు లేకపోతే ప్రభుత్వం చేయగలిగేది చాలా తక్కువగా ఉండదని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ ఈరోజున ఇక్కడ అన్నారు.

సుల్తాన్ బజార్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో గవర్నరు శ్రీ టి బి సీళ్ళ అమ్మకం ఉద్యమ ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ ఈ ఘోరవ్యాధిని నిరోధించడానికి నిరంతరంగా కృషి జరగాలన్నారు. క్షయ వ్యాధికి లోనైనవారిని దీర్ఘకాలం ఆసుపత్రులలో ఉంచడమూ, ఆసుపత్రి నుండి విడుదలైన తరువాత వారి విషయమై జాగ్రత్త వహించడమూ అవసరం ఇంత చేసినా, ఒకసారి క్షయవ్యాధి బారి పడినవాడు దేనో పని చేసుకొని పొట్టబోసుకోడానికి అశక్తుడుగా ఉంటాడు, కుటుంబాన్ని పోషించవలసిన వారు ఈవ్యాధి బారిన పడినట్లయితే యేర్పడే శోచనీయ స్థితిని మాటలలో వర్ణించ వీలు లేదు. ఆంధ్రప్రదేశ్ క్షయ వ్యాధి నిరోధక సంఘం, (ఆంధ్రప్రదేశ్ ట్యూబర్ క్లోసిస్ అసోసియేషన్) ఈ వ్యాధిని నిరోధించడంలో ప్రశస్తమైన సేవచేస్తున్నది. ప్రజల సంపూర్ణ సహాయానికి ఈ సంస్థ ఎంతైనా తగిఉన్నది" అని శ్రీ భీమ్‌సేన్ సచార్ అన్నారు.

సభకు ఆంధ్రప్రదేశ్ ఎగువ సభ అధ్యక్షులు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు అధ్యక్షత వహించారు

గవర్నర్ తమ ప్రసంగాన్ని సాగిస్తూ ఇలా అన్నారు: "క్షయ వ్యాధి వల్ల భారతదేశంవంటి దేశానికి ప్రమాదం ఎంతైనా ఉంది భారతదేశం అతి పేద దేశం. చికిత్సకు అయ్యే ఖర్చు వారు భరించలేరు. కవర్లమీద, పార్సెలు మీద టి.బి.సీళ్ళను ఉపయోగించవచ్చు. పండుగరోజుల్లో ప్రజలు ఈ సీళ్ళను కార్డులమీద ఉపయోగించవచ్చు. ఇందువల్ల ఎక్కువ ద్రవ్యం వసూలు కాకపోవడం మాత్రమేగాక క్షయరోగాన్ని నిరోధించడానికి జరుగుతున్న కృషి మారు మూల స్థలాలకు గూడా తెలిసే అవకాశం ఉంటుంది. మానవుల కష్టాన్ని దుఃఖాన్ని తగ్గించడానికి జీవితాన్ని అంకితం చేయటంకంటే గాంధీజీ స్మృతిని గౌరవించడానికి ఉత్తమ మార్గం లేదు. ఈఉద్యమాన్ని జయప్రదం చేయడానికి అందరూ తోడ్పడాలి" అని గవర్నర్ ఉద్బోధించారు.

వ్యాధి నిరోధక చర్యల సమీక్ష

క్షయ వ్యాధిని నిరోధించడానికి క్షయ వ్యాధి నిరోధక సంఘం సాగిస్తున్న పని ఎలా సాగుతున్నదీ ప్రజారోగ్యశాఖ డైరెక్టరు డాక్టర్ సి ఆర్. నాయుడుగారు సమీక్షించారు. "మలేరియా తరువాత అత్యధిక సంఖ్యాకులను బలిగొంటున్న వ్యాధి ఇదే. ప్రపంచంలో ప్రతి సంవత్సరమూ ఈ వ్యాధి మూలకంగా 50 లక్షల మంది మరణిస్తున్నారు; భారతదేశంలో ప్రతి సంవత్సరమూ 25 లక్షల మందికి ఈ వ్యాధి సోకుతున్నది. వారిలో 5 లక్షల మంది మరణిస్తున్నారు. ఈ వ్యాధి సోకినవారిని ఇతరులనుండి వేరు చేయడం వల్ల జీవిత ప్రమాణాలను పెంచడం వల్ల వ్యాధి నివారణ చర్యలను అవలంబించడం వల్ల ఈ వ్యాధిని నిరోధించవీలవుతుంది. టి బి సీళ్ళ అమ్మకం ఉద్యమం ద్వారా రూ 4 లక్షలు వసూలైంది క్షయవ్యాధి నివారణ చర్యలకూ. ఆసుపత్రులలో వార్డులను పెంచవలసి ఉన్నది, ఇళ్ళలో రోగులకు చికిత్సకూ, చికిత్సకయ్యే ఖర్చు చెల్లించలేని రోగుల సహాయానికి ఈ ద్రవ్యం వెచ్చించ బడింది దేశంలో 4 వేల టి బి దవాఖానాలను యేర్పరచడమైంది. క్షయరోగులకు 5 లక్షల పడకలు ఉన్నాయి. 15 వేల మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. 50 వేలమంది సుశిక్షితులైన నర్సులు ఈఘోరవ్యాధిని నిరోధించడానికి పనిచేస్తున్నారు రాష్ట్రంలో బి సి జి టీకాలు వేసే కేంద్రాలు 12 ఉన్నాయి. ఆంధ్రప్రాంతంలోని 7 జిల్లాలలో బి.సి జి. టీకాలు వేసే పని సాగుతున్నది మూడు క్షయ వ్యాధి ఆసుపత్రులు (శానిటోరియాలు) బి టి బి. ఆసుపత్రులు ఉన్నాయి వీటిలో 18 వేల పడకలు ఉన్నాయి. కర్నూలులో ఒక టి.బి.ఆసుపత్రిని, విశాఖపట్నంలో మరొక టి.బి ఆసుపత్రిని స్థాపించే సూచన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రులన్నిటిలోనూ గుండె ఆబ్బులకు చికిత్సాలయాలను యేర్పరిచే సూచన గూడా పరిశీలనలో ఉన్నది," అని డాక్టర్ నాయుడుగారు అన్నారు.

హైదరాబాద్ మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ ప్రసంగిస్తూ ఈ వ్యాధివల్ల కలిగే ఉపద్రవాలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన అవశ్యకతను జీవిత ప్రమాణాలను పెంచించవలసిన అవశ్యకతను ఆయన స్పష్టం చేశారు. కార్పొరేషన్ సంపూర్ణంగా తోడ్పడి టి. బి. సీళ్ళ అమ్మకం ఉద్యమాన్ని జయప్రదం చేస్తుందని శ్రీ ముదిరాజ్ హామీ యిచ్చారు.

ఉస్మానియా ఆసుపత్రి రిటైర్డు సూపరింటెండెంటు డాక్టర్ ఎం. కె. పండిట్ ప్రసంగిస్తూ ఈ వ్యాధివల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. సీళ్ల అమ్మకం ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి అందరూ తోడ్పడాలని కోరారు.

గుండెజబ్బుల ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టరు కన్వల్ చందర్ వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

జపాన్‌లో వారం రోజులపాటు పర్యటించే నిమిత్తం రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ టోక్యో చేరుకొన్నప్పుడు, విమానాశ్రయంవద్ద ఆయనకు జపాన్ చక్రవర్తి, జపాన్ ప్రధాని శ్రీ కిషి ప్రభృతులు ఘన స్వాగతం ఇచ్చినప్పటి దృశ్యం.

హిందీ భాషా వ్యాప్తి

అనధికార సంస్థలే పూనుకోవాలని ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, అక్టోబర్ 4

గాంధీజీ జన్మదినోత్సవ సందర్భంలో యిచట ఉంచిన హిందీ భాషా బోధన తరగతులను ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు భాషా సమన్వయ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాభిప్రాయం యితర భాషలతో స్నేహాన్ని సహకారాన్ని వాంఛించేది గానే ఉన్నదని ఉద్ఘాటించారు.

"ఆంధ్ర ప్రదేశ్‌లో ఉర్దూ మాతృభాషగా గల వారు చాలా మంది ఉన్నారు. అందులోనూ హైదరాబాదు సంస్థానంలో ఉన్న వారు ఉర్దూకు మాత్రమే అలవాటు పడ్డారు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ భాష తెలుగయింది. ఇది కారణంగా తెలుగుతో యింతకు పూర్వం పరిచయం లేనివారు నష్ట కష్టాలకు లోను కావటం యెంతమాత్రమూ తగదు. అంతే కాదు ఉర్దూ మాట్లాడే వారికి యేవిధమైన కష్టమూ కలుగకుండా చూస్తామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం హామీ యిచ్చింది కూడా" అని ముఖ్యమంత్రి యీ సందర్భంలో విస్పష్టం చేశారు.

శ్రీ సంజీవరెడ్డి గారు యింకా ఇలా అన్నారు:

"తమిళులు కోరిన చోట్ల తమిళ తరగతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం యేర్పాటు చేసింది."

"భారతదేశానికి సర్వసామాన్యమైన భాష ఒకటి ఉండాలని ప్రభుత్వం భావించింది. హిందీ అందుకు అనువైనదిగా కావటం వల్ల అందరూ దాన్ని నేర్చుకోవాలని అభిప్రాయ పడుతోంది కాని, హిందీ వ్యాప్తికి ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని అమలు జరిపి నట్లయితే తప్పకుండా ప్రతిపక్షం తలెత్తి తీరుతుంది అందుకనే అనధికార సంస్థలు యీ విషయంలో నిర్వహించ వలసిన పాత్ర అమితంగా కనిపిస్తోంది."

భారత కమ్యూనిస్టు పార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశం

అక్టోబరు 8 నుంచి ప్రారంభం

మద్రాసు, అక్టోబరు 3

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సంఘం యీ రోజున యిచట సమావేశమయింది. ఈ సమావేశం నాలుగ రోజుల పాటు జరిగుతుంది.

కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశం యిక్కడ అక్టోబర్ 8 వ తేదీన ప్రారంభం కాబోతోంది, ఈ రోజున గంటన్నరసేపు జరిగిన సమావేశంలో పై సంఘం కౌన్సిల్ సమావేశం ముందు ఉంచే ఎజండా తుది రూపాన్ని ప్రతిపాదించిందని తెలుస్తోంది.

ఇంచవలసిన అవశ్యకతను జీవిత ప్రమాణాలను పెంచించవలసిన అవశ్యకతను ఆయన స్పష్టం చేశారు. కార్పొరేషన్ సంపూర్ణంగా తోడ్పడి టి. బి. సీళ్ళ అమ్మకం ఉద్యమాన్ని జయప్రదం చేస్తుందని శ్రీ ముదిరాజ్ హామీ యిచ్చారు.

ఉస్మానియా ఆసుపత్రి రిటైర్డు సూపరింటెండెంటు డాక్టర్ ఎం. కె. పండిట్ ప్రసంగిస్తూ ఈ వ్యాధివల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. సీళ్ల అమ్మకం ఉద్యమాన్ని జయప్రదం చేయడానికి అందరూ తోడ్పడాలని కోరారు.

గుండెజబ్బుల ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టరు కన్వల్ చందర్ వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

సంక్షిప్త వార్తలు

చరిత్ర భోగట్టా క్షణంలో తెలిపే యంత్రం

డల్లాస్, టెక్సాస్, అక్టోబర్ 4

ఇక్కడ ఏర్పాటు చేసిన ఎయిర్ పోర్టు వసారమాలో అంతర్జాతీయ వాణిజ్య యాంత్రిక సమాచార పరికరం ఒకదానిని ప్రదర్శించారు. ఒక మీట నొక్కగానే 1917 మొదలుకొని నేటి వరకు గల అమెరికన్ వైమానిక దళ చరిత్రను సమగ్రంగా ఆ పరికరం తెలియచెబుతుంది. వైమానిక దళ అధికారుల జీవిత సంగతులు సహా సమాచారం అంతటిని ఆ బి.ఎమ్, 805 సమాచార విధానంలో పదిలపరిచారు ఆ పరికరంలో రికార్డు చేయబడిన సమాచారం 50,00,000 అక్షరాలలో ఇమద్రబడినప్పటికీ, కావలసిన సమాచారం తెలుసుకొనేటందుకు 2/3 సెకండుకంటే ఎక్కువ కాలం పట్టదు.

o o o

అపస్మార కారణం

మికాగో: మెదడులోనూ, వెన్నెముకలోనూ ఉన్న ఒకానొక రాసాయనిక మిశ్రమం వల్ల అపస్మారం మొదలైనవి కలుగుతున్నవని బయోకెమిస్ట్ డాక్టర్ యూజిన్ రాబర్టు శాస్త్రజ్ఞుల సమావేశం ఒకదానిలో వ్యక్తంచేశారు. గమ్మా అమినోబుటైరిక్ యాసిడ్ (గాబా) అనే ఈ మిశ్రమం గ్లూటామిక్ యాసిడ్ మూలంగా జనిస్తున్నది మెదడు పని చేయటంలో ఈ యాసిడ్ ప్రాముఖ్యం వహిస్తున్నదని చాలా రోజులుగా భావించ బడుతున్నది అది తయారయ్యే వేగం సరాలకు సంబంధించిన జీవకణాలు దానిని వినియోగించుకునే వేగాల మధ్య ఉండే సమస్థితిపై ఈ 'గాబా' ఉనికి ఆధారపడి ఉంటుందని ఇటీవల పరిశోధనలు తెలుపుతున్నవి, విటమిన్ బి-3 తక్కువ అవటం వల్ల "గాబా" జనించటం మందగిస్తుందనీ, తత్ఫలితంగా మెదడులోని మిశ్రమం కూడా తగ్గిపోతుందనీ రాబర్టు అన్నారు

ప్రపంచంలో నర్సుల కొరత

జెనీవా: అక్టోబరు 6 వ తేదీ మొదలుకొని 11 వ తేదీవరకు ఇక్కడ జరగబోయే నర్సింగ్ నిపుణుల సమావేశంలో 15 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు వారు చర్చించే ప్రధాన సమస్యలలో ప్రపంచం నలుమూలల్లో నానాటికి తగ్గిపోతున్న నర్సుల సంఖ్య ఒకటి అంతర్జాతీయ కార్మిక సంస్థ తయారు చేసిన 210 పుటల నివేదికను ప్రతినిధులందరూ చర్చిస్తారు. ప్రపంచంలోని 54 దేశాలు, పరగణాలలో నర్సుల ఉద్యోగ పరిస్థితులు తీరాలు వెలువులు, నర్సులు అయేటందుకు తగిన అవకాశాలను గురించి ఆ నివేదికలో తెలియజేశారు. యావత్ప్రపంచంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు పిచ్చి ఆసుపత్రులలో నర్సులు చాలా తక్కువగా ఉంది పనిచేస్తున్నారనీ, కార్య నిర్వహణ, పర్యవేక్షణ బోధన కార్యకలాపాలకు కూడా తగినంత మంది నర్సులు లభించటంలేదనీ ఆ రిపోర్టులో తెలియజేశారు.

సోవియట్ రష్యాలో నాస్తిక ప్రచారం

'ప్రాబ్లమ్సు ఆఫ్ ఫిలాసఫీ, అనే ఒక ప్రముఖ సోవియట్ పత్రిక రష్యాలో నాస్తిక ప్రచారం ఇటీవల తిరిగి మరల కొంతవరకు తలెత్తింది" అని పేర్కొన్నది. ఈ పరిస్థితి దృష్ట్యా నాస్తిక ప్రచారం మరింత తీవ్రంగానూ, మరింత విజ్ఞతతోనూ సాగించవలసిన అవసరం నిరూపణ అవుతున్నదని ఆ పత్రిక వ్రాసింది.

మద్రాసులో ఫ్రెంచి పారిశ్రామిక కేంద్రం

ఫ్రెంచి మంత్రికి భారత మంత్రి సూచన

పారిస్, అక్టోబరు 3

మద్రాసులో ఒక చేతిపనుల కేంద్రాన్ని స్థాపించవలసిందిగా భారత పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మనూభాయ్ షా ఫ్రెంచి ప్రభుత్వ పరిశ్రమల శాఖా మంత్రి అయిన ఎఱోర్కు రెమోనెట్‌ను యీ రోజున కోరినట్లు యిచటి అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవస్తున్నది,

ఫ్రెంచి వారు భారతదేశంలో ఒక సూక్ష్మ యంత్ర పరికరాల కేంద్రాన్ని నెలకొల్పుటకు, గడియారాల తయారీని భారీ యెత్తున సాగించటమూ కూడా బాగుంటుందని భారత మంత్రి ఫ్రెంచి మంత్రికి సూచించినట్లు తెలుస్తోంది,

ఫ్రెంచి మంత్రి రెమోనెట్ ఈ పథకాన్నిగురించి సుముఖంగా పరిశీలిస్తానని చెప్పినట్టు యీ సందర్భంలో భావింపబడుతోంది.

జిప్సం గనులలో సంఘర్షణ

ఏడుగురు కార్మికులకు గాయాలు

బికనీర్, అక్టోబర్ 4

ఇక్కడికి 18 మైళ్ల దూరంలో ఉన్న జమ్‌సార్‌లోని జిప్సంగనిలో పనిచేసే రెండు వర్గాల కార్మికులమధ్య నిన్నటి రోజున ప్రారంభమైన కొట్లాట మూలంగా 7 గురు గాయపడ్డారని, అందులో ఒకని పరిస్థితి విషమంగా ఉన్నదనీ యిచటికి చేసిన అధికారిక వార్తల వల్ల తెలియవస్తోంది.

జంసార్‌లో పరిస్థితి అదుపులోకి తీసుకరావటానికి ఒకపోలీసుదళమూ, సబ్‌డివిజనల్ మ్యాజిస్ట్రేటూ వెంటనే ఆ కర్మాగారానికి వెళ్ళారు.

అక్టోబరు 1వ తేదీనుంచీ జిప్సం గనులలో పని చేసే 1200 మంది కార్మికులలోనూ 700 మంది సమ్మె సాగిస్తూన్నారు. పనిలోకి వెళ్ళబోతున్న కొందరు కార్మికులను సమ్మెవారు అటకాయించటంతో కల్లోలం ప్రారంభమయింది.

బోనసు యివ్వాలనీ, వైద్యవసతి కల్పించాలనీ, మంచినీరు లభించేటట్లు యేర్పాటు చేయాలనీ కార్మికులు కోరినట్లూ, వాటిని అధికారులు లక్ష్యం చేయకపోవడం వల్ల కార్మికులు నిరవధిక సూచకంగా సమ్మె సాగిస్తూనారనీ యీ సందర్భంలో తెలియవస్తోంది.

పోలీసుశాఖ నుంచి తీరని వార్తలను బట్టి అనేక కొందరు అరెస్టు చేయబడినట్లూ, పరిస్థితి అదుపులోకి తీసుకరాబడినట్లూ తెలుస్తోంది.

మంగళగిరిలో క్షయరోగ నివారణ కేంద్రం

ప్రభుత్వ స్వాధీనం చేయబడనట్టు వార్త

గుంటూరు, అక్టోబరు 4

ఈమధ్యనొక అనధికారుల సంస్థచే స్థాపింపబడిన క్షయరోగ చికిత్స కేంద్రం యిప్పుడు ప్రభుత్వానికి స్వాధీన పరచబడ్డది. దీనికి కావలసిన ఉద్యోగులందరూ నియమింపబడ్డారు.

దని ఆసుపత్రి వాసింది,

ఇట్లా తలెత్తినందుకు కమ్యూనిస్టేతర ప్రపంచ పలుకుబడిని నిందిస్తూ ప్రచార సాధనాలన్నిటినీ మత వ్యతిరేక ప్రచారానికి వినియోగించాలని ఆ పత్రిక వ్రాసింది.

నగరంలో గాంధీ జయంత్యుత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 3

గాంధీజీ మరణించినప్పటికీ, ఆయన తత్వం, అహింస సిద్ధాంతాలు ఈ రాష్ట్రంలో నిలిచిపోయినవని గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్, నిన్న ఇక్కడ గాంధీ జయంతి సందర్భంగా అలిండియా ఇండస్ట్రియల్ క్లబ్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు. ముల్కీపేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సహపంక్తి విందులో వివిధ వర్గాలవారు పాల్గొన్నారు. హిందీ, తెలుగు ఉర్దూ భాషలలో "ముషేరా" ఏర్పాటు చేయబడింది.

గవర్నర్ సచార్, శ్రీమతి లలితా సచార్, వ్యవసాయ మంత్రి శ్రీ దివ్నా రెడ్డి ఇంటర్నగరాల ప్రముఖులు కార్పొరేషన్ ఉద్యోగులు విందుకు హాజరైనారు. గాంధీ జయంతి సందర్భంగా ఈ విందును ఏర్పాటు చేసినందుకు గవర్నర్ కార్పొరేషన్‌ను అభినందించారు. విందుకు హాజరైనందుకు గవర్నర్‌కు మేయర్ కృతజ్ఞత చెల్లించారు,

మహిళా నవజీవన మండలి

హైదరాబాద్, అక్టోబరు 3

రామ్‌కోటిలోని నవజీవన్ బాలికా విద్యాలయ విద్యార్థినులు, అధ్యాపక బృందం, మహిళా నవజీవన మండలి సభ్యురాండ్రు గాంధీ జయంత్యుత్సవం జరుపుకొన్నారు. రాజామదన్ గోపాల్ సవ్వార్ ఉత్సవసభకు అధ్యక్షత వహించారు. సోపల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ శ్రీమతి జముబాబాయ్ సభలో ప్రసంగించారు. మహిళా నవజీవన మండలి అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త మండలి చరిత్రను వివరించారు. విద్యార్థినులు వినోద కార్యక్రమంలో పాల్గొన్నారు.

సర్దార్ నగర్

సర్దార్‌నగర్, అక్టోబర్ 3

సర్దార్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గాంధీ జయంత్యుత్సవం జరిగినది. పంచాయతీ సర్పంచ్ శ్రీ చరభలింగంగారి అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ పర్వతాలు, శ్రీ సుభాన్ రెడ్డి, శ్రీ శరభలింగం గార్లు గాంధీజీ జీవితాన్ని గూర్చి ప్రసంగించారు. భజనలు, గీతాల్లోకాలు గానం చేయబడినవి. గాంధీజీ చిత్ర పటం ఊరేగించబడినది.

నారాయణగూడ మహిళా కళాశాలలో గాంధీజయంతి

హైదరాబాద్, అక్టోబరు 3

నారాయణగూడ లోని రాజాలక్ష్మీ వెంకటరామరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు గాంధీ జయంతి జరుపుకున్నారు. శిక్షణ మండి శ్రీ ఎస్ సూర్యనారాయణ శాస్త్రి జాతీయ పతాకను ఆవిష్కరించారు. కళాశాల ప్రధాన ఆధ్యాపకురాలు శ్రీమతి జి పి ఇందిర అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ సూర్యనారాయణ శాస్త్రి, శ్రీమతి సత్యమ్మ, శ్రీ కృష్ణమూర్తిగారు సమావేశంలో ప్రసంగించారు. గాంధీ జీవితాన్ని గూర్చి విద్యార్థిని కుమారి సుందర మాట్లాడినది

నాగరీ ప్రచారిణీ ఎకాడమీ

హైదరాబాద్, అక్టోబరు 3

గన్‌ఫౌండ్రీలోని నాగరీ ప్రచారిణీ ఎకాడమీలో గాంధీ జయంత్యుత్సవం జరుపబడినది. ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ డిపార్టుమెంట్ ప్రధానాచార్యులు డాక్టర్ శంభునాథ్ పాండే "గాంధీజీ" చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. స్థానిక కళాకారుడొకరు ఈ చిత్రపటాన్ని రచించారు.

శ్రీ గయాప్రసాద్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ పాండే బాపూజీ జీవితాన్ని గూర్చి ప్రసంగించారు.

భజరంగ వ్యాయామ కళాశాలలో గాంధీ జయంతి

హైదరాబాద్, అక్టోబరు 4

కట్టెమండిలోని భజరంగ వ్యాయామ కళాశాలలో నవ యువక మండలి గాంధీ జయంత్యుత్సవం జరిపినది. భజనాది కార్యక్రమాలు, గాంధీ జీవితంపై ప్రసంగాలు జరిగాయి.

రంగారెడ్డిగూడెం

రంగారెడ్డి గూడెం, అక్టోబర్ 3

పూజ్యగాంధీజీ జన్మదినోత్సవ సందర్భంగా గ్రామంలో ఉత్సవం జరిగినది. ఉదయం ప్రభాతభేరి, ప్రభాత ప్రతిష్టలు జరిగినవి. పాఠశాల భవనం వద్ద త్రివర్ణ జాతీయ పతాకకు వందనం సమర్పించబడింది. ఈ సందర్భంగా శ్రమదానంతో కొంత ఆవరణ పరిశుభ్రపరచబడినది,

స్పైస్ పట్లు బ్రిటన్ వైఖరి

జనరల్ అసెంబ్లీలో గ్రీక్ ప్రతినిధివిమర్శ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, అక్టోబరు 3

వైస్ ప్రజలకు వారి ప్రభువు, ఖండాలుగా విభజించబడే ప్రమాదం దాపురించినదని గ్రీక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ప్లీయన్ పలామాస్ నేడు జనరల్ అసెంబ్లీ సమావేశంలో అన్నారు.

వైస్ సమస్య క్లిష్టతరమైనదని గొన్నదని ఆయన అన్నారు వైస్ స్వాతంత్ర్యమే సమితి సూచ

జాతీయ ప్రపాళిక ప్రచారిత మండలి

అధ్యక్షుడుగా శ్రీత్యాగరాజు ఎన్నిక

హైదరాబాద్, అక్టోబర్ 3

జాతీయ ప్రణాళికా ప్రచారక మండలి సర్వసభ్య సమావేశం నగరంలో గత మంగళవారంనాడు శాసన సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగినది.

శ్రీ శ్రీనివాసరావుగారు తన అధ్యక్షోపన్యాసంలో ప్రణాళిక మండలి వంటి సంస్థలు పట్టణాలలోనే గాక పల్లెలలో కూడా ఎక్కువగా కృషి చేయటం అవసరమని అన్నారు. ఇటువంటి సంస్థను పోషించవలసిన ప్రభుత్వానికి గాక, ప్రభుత్వం కూడా ముందుకి రావాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

ఆ తర్వాత మూడు కార్యవర్గ ఎన్నికలు జరిగినవి. "నవకేసరి" చీఫ్ ఎడిటర్ శ్రీ యం. కె. త్యాగరాజు అధ్యక్షులుగాను, శ్రీ సి. ఎం. దేవయ్య ప్రధాన కార్యదర్శిగాను, శాసన సభ్యుడు శ్రీ బత్తి సుబ్బారావు సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ టి. ఆర్. గుప్తా కోశాధికారిగాను ఎన్నికైనారు.

పైన పేర్కొనబడిన కార్య నిర్వాహకులుగాక, మండలి ముఖ్య కార్యక్రమాలను మరిత చురుకుగా కొనసాగించటానికి అస్పృశ్యతానివారణ, మద్యపాన నిషేధం, ఇత్యాది విషయాలపై పెద్ద ఎత్తున ప్రచారం సాగించటానికి వైజ్ఞానిక రంగంలో కృషి చేసిన మరి ముగ్గురు - శ్రీయుతులు ఎన్. శ్రీనివాసరావు, వి. ఆంజనేయులు, ఎన్. కె. మహర్షి - ఎన్నుకోబడ్డారు.

హైదరాబాద్‌లో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశాల సందర్భంగా ఒక ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని రూపొందించి, ఏకక్షి విషయమై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డిగారితో సంప్రదించాలని శ్రీ శ్రీనివాసరావుగారు చేసిన సూచనను సభవారు ఆమోదించారు. ఈ విషయంలో సంప్రదింపులు జరపటానికి అధ్యక్షునికి అధికారం ఇచ్చారు.

—

ముషీరాబాద్ దళిత జాతీయ సంఘం

హైదరాబాద్, అక్టోబర్ 4

ముషీరాబాద్ దళిత జాతీయ సంఘం బాపూజీ 89వ జన్మదినోత్సవాన్ని వైభవంగా జరిపినది. ఉదయం ప్రభాతభేరి జరిగినది, మోహనానగర దళితజాతీయ సంఘం కార్యాలయం వరకు ఊరేగింపు సాగి అక్కడ బహిరంగసభ జరిగినది ముషీరాబాద్ (వార్డు) దళిత జాతీయ సంఘాధ్యక్షులు శ్రీ జి. కిసాయులు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. యల్లయ్యగార్లు సభలో ప్రసంగించారు.

కావలెను

కాలువలకు పార్ట్ టైమ్ ఏజంట్లు కావలెను. వివరాలకు, ఉచిత కాంటిల్సుకు వ్రాయండి
Girson Knitting Works, Ludhiana (20)

క్షేమరక్షుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14.

ఆంధ్ర ప్రదేశ్‌కు ఏజంట్లు:-
సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్
విజయవాడ - సికింద్రాబాద్

"భక్త కవి"కి ప్రముఖుల జోహార్లు

అహమ్మద్‌నగర్, అక్టోబరు 3

సుప్రసిద్ధకవి పుంగవుడూ, గాయకుడూ, భక్తుడూ అయిన శాంత షా నగరమహాపౌరుడు చేసిన ప్రజాసేవ ప్రశంసిస్తూ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో పలువురు ప్రముఖులు ప్రసంగించారు. భక్తకవి గమామహాపౌరుడు సుమారు 8 పదులు దాటింది. ఆయన అహమ్మద్‌నగర్‌లోనే జన్మించారు. చిన్నప్పుడు పదకొండేళ్ళపాటు పోలీసు దళంలో పని చేశారు. ఆ తరువాత సన్యాసం బుద్ధితో ఆ పదవికి రాజీనామా యిచ్చారు. అప్పటినుంచీ ఆయన పన్నో కీర్తనలను వ్రాశారు. అవన్నీ మహారాష్ట్రంలో మంచి ప్రచారానికి వచ్చాయి.

ఈనాడు ఆయనను మహారాష్ట్రమంతా ఒక భక్త కవిగా పేర్కొంటుంది. ఆయన మంచి బోధకుడు, ప్రముఖ జీవిత చరిత్ర కారుడు.

ఈరోజున జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖులు ఆ భక్తకవి ప్రజలకు చేసిన సేవను బహువిధాల వివరించారు. ఆయనకు పరిపూర్ణమైన ఆయుర్దాయం లభించాలని కోరుతూ పలువురు పెద్దలు సందేశాలు పంపారు.

జపాన్‌తో శాంతి ఒడంబడిక

అమెరికా ప్రతిబంధకాలు సృష్టిస్తున్నదని రష్యా రాయబారి ఆరోపణ

టోకియో, అక్టోబరు 2

రష్యా, జపాన్ దేశాలమధ్య శాంతి ఒడంబడికి జరగకుండా మూడవ దేశం అడ్డు తగులుతున్నదని, జపాన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ నికొలాయ్ పెడొరెన్కో నేడు ఇక్కడ విదేశాంగ శాఖాధికారులతో అన్నారు.

అడ్డు తగులుతున్న మూడవ దేశం అమెరికాయేనని రష్యన్ రాయబారి భావమని ఒక జాపనీస్ అధికారి సభికా విలేఖరులతో మాట్లాడుతూ వివరణ చెప్పారు. జపానీకు ఉత్తరంగా గల కురైల్ దీవులు తమ వని జపాన్ అనటాన్ని సోవియట్ రాయబారి నిరసించారట. ఫసిఫిక్ సంగ్రామానంతరం రష్యా ఈ దీవులను ఆక్రమించుకొన్నది. ప్రథమంగా జపాన్, రష్యాల మధ్య శాంతి ఒడంబడిక జరిగితేనే తప్ప ఉభయ దేశాల మధ్య సమస్యల పరిష్కారం కావని ఆయన స్పష్టం చేశారట.

—

'సైనిక్ సమాచార్' స్వర్ణోత్సవ సందర్భంలో కథానికల పోటీ

హైదరాబాదు, అక్టోబరు 3

గత 50 సంవత్సరాలుగా ప్రచురింపబడుతున్న 'సైనిక్ సమాచార్' అనే పత్రిక 1959 జనవరి లో స్వర్ణోత్సవాన్ని జరుపుకోబోతున్నది.

ఈ సందర్భంతో తెలుగులో ప్రచురింపబడే 'సైనిక సమాచారం' ఒక కథానికల పోటీని నిర్వహించ తలపెట్టింది.

సైనిక, పైమానిక, నౌకా దళాలలో పనిచేసే అన్నితరగతుల ఉద్యోగులూ పాలకీయ సైనిక దళములోనూ, లోక్ సహాయక సేనలోనూ పనిచేసేవారూ మాజీ సైనికులూ ఎన్.సి.సి, ఎ.సి.సి. కేడెట్ ఆఫీసరూ అందరూకూడా ఆ పోటీలో పాల్గొనవచ్చునని యీ సందర్భంలో ప్రకటించడ్డది.

—

సూర్యాపేట, అక్టోబర్ 3

సూర్యాపేట తాలూకా తాళ్ళ సింగవరం గ్రామంలో అఖిలభారత గురిజనుపుకున్న పది కుటుంబాలకు సహాయపడటానికిగాను గత నెల విజయదశమి సందర్భంగా పండిగజలు పంపిణీ చేయబడినవి. సర్వోదయ సిద్ధాంతాలపై విశ్వసించిన కొందరు పొగాకుతోటల మొదలైన కొన్ని దురలవాట్లకు స్వస్తి చెప్పారు.

వార ఫలాలు

5-10-58 నుంచి 11-10-58 వరకు

టి. ఎస్. పి. శాస్త్రి

ధరణి :- పౌర్ణమి 9 నుంచి అమావాస్య 10, 11 నిలకడ ఉండదు. ప్రత్తి నూలు 10 వరకు మంది. 11 తేజి నూనెలు, వేరుశెనగపప్పు 7 వరకు మంది రు నుంచి తేజి. ధాన్యాలు స్వల్ప మందం. అపరాలు తేజి.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీకు ఈ వారంలో వ్యవహారపు చిక్కులు తగ్గుముఖానికి వస్తాయి. లౌకిక వ్యవహారాలు వృద్ధికరంగా సాగుతాయి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. హోదాగల మనుష్యుల పరిచయం కలుగుతుంటారు. కుటుంబ విషయాలలో నిదానంగా నడుచుకోవాలి. డబ్బు రాబడి తృప్తికరంగా ఉంటుంది. స్థిరాస్తి విషయంలో కొంత మేలు కల్గుతుంది. శుభకార్యాలు నెరవేరుతాయి. అనవసర వ్యవహారాలలో తలదూర్చకండా దూరంగా ఉండడం మంచిది. వృత్తి వ్యాపారాలలో అదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో శ్రమ ఎక్కువ 5, 6 సంఘ గౌరవం, విరోధాలు. ధనప్రాప్తి, 7 నుంచి 10 బంధు విరోధం, త్రిప్పట, అనుమానాలు. 11 కార్యజయం, సంతోషం.

వృషభం

(కృత్తిక 2, 3, 4; రోహిణి, మృగశిర 1, 2)

మీకు ప్రత్యేకంగా పెద్ద చిక్కులుండవు అయితే అనుమానాలతో మనసులో బాధ పడతారు. బంధువులతో అభిప్రాయభేదాలు రావచ్చు. డబ్బు చిక్కు లంతగా ఉండవు. అనవసరమైన వివాదాలు రాకుండా జాగ్రత్త పడాలి. కుటుంబ ఆరోగ్యం బాగుండదు. మీరు సహాయం చేస్తారని అనుకున్న అధికారులు కొంత వ్యతిరేకత చూపుతారు. స్థిరాస్తివల్ల కొన్ని చికాకులు వచ్చును. వృత్తి వ్యాపారాలలో ధైర్యాన్ని కల్గించును ఉద్యోగంలో మార్పులుండవు, 5, 6 స్వజన విరోధం, డబ్బు ఖర్చు. అనారోగ్యం, బద్ధకం, 7, 8 ప్రయాణం వల్ల లాభం, శుభవార్తలు, గొప్పవారి స్నేహం, విందులు, 9, 10, 11 నిరాశ, అనుమానాలు, కార్యాటంకం, అశుభవార్తలు

మిధునం

(మృగశిర 3, 4; ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ఈ వారంలో మీరు పెద్ద ఆలోచనలు చేస్తారు. ముందుకు సాగడానికి స్వల్ప ఆటంకాలు కల్గడంవల్ల ఉత్సాహం తగ్గుతుంది. బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు వచ్చే సూచనలున్నవి. సంతానాన్ని గురించిన అభివృద్ధి కార్యక్రమాలు సంతోషాన్ని కల్గించును. ఆదాయానికి లోటుండదు. స్థిరాస్తి గురించి విరోధాలు వస్తాయి. ఉపయాణాలు సాగవు. ఆరోగ్యం అంతగా బాగుండదు. వృత్తి వ్యాపారాలతో కొద్దిగా అభివృద్ధి కనబడుతుంది ఉద్యోగంలో గౌరవ హోదాలు పెరిగే అవకాశాలున్నవి. 5, 6 సజ్జన సాంగత్యం ఏకోద శాలాభేషం, ధనప్రాప్తి - అప్పుల సహాయం. 7, 8 వృథా త్రిప్పట, బద్ధకం డబ్బు ఖర్చు 9, 10 శుభలేఖలు, కార్యజయం, సంతోషం. 11 అనుమానాలు వివాదం,

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు కొన్ని శుభప్రదమైన సూచనలు కల్గుతాయి అయితే జరిగిన అనుభవాలను బట్టి మీకు ధైర్యముండదు. అనుమానాలతో మనసు చికాకుపడుతుంది. ఈ వారంలో ఒక గొప్ప సహాయం మీరు అనుకోకుండా అకస్మాత్తుగా ఆదాయానికి లోటుండదు. ఖర్చులు తగ్గించలేరు. గౌరవ మర్యాదలు పెరుగుతాయి మీ సలహాలు ఇతరులకు మేలు కల్గించును బంధువులు మీ ఇంటికి వస్తారు కోర్టు కచ్చేరి పనులు అనుకూలమార్గాన్ని పడతాయి. ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తి పరిష్కారాలు కొన్ని ఆటంకాలు రావచ్చును. వృత్తి వ్యాపారాలలో స్థిమితం ఏర్పడుతుంది ఉద్యోగంలో ధైర్యం కల్గుతుంది 5, 6 అనుకోని ఖర్చు పిడుగుదల, ప్రయాణం, 7, 8 పెద్దల సహవాసం. ప్రయాణాలు. సంతోషం, ధనలాభం, 9, 10 కుటుంబ చికాకులు, ఆరోగ్యం కార్యాలస్యం, నష్టపోతలు. 11 కార్యజయం అన్నుల సహాయం, ఉపకారబుద్ధి

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీకు ప్రయత్నించిన ప్రతి పనిలో అడ్డంగా పోతుంది మీరు అవసరమైన మనుష్య సహాయం లభిస్తుంది ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలకు డబ్బు ఖర్చు చేస్తారు. వ్యవహారాలలో ధైర్యసాహసాలతో ముందుకు సాగుతారు ఇతరులకు ఆపద్సమయంలో ఎత్తి పొడవటం మానండి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. స్థిరాస్తికి సంబంధించిన పనులు చికాకు కల్గించును అతిగ్రహబాధ్యమైన అనారోగ్యంకల్గును వృత్తి వ్యాపారాలలో గౌరవం పొందుతారు. ఉద్యోగంలో అధికారం పెరుగుతుంది. 5, 6 అభివృద్ధి, ఇష్టభోజనం, ధనలాభం, 7, 8 అవమానం, అడ్డంకులు, వృథాశ్రమ, త్రిప్పట, 9, 10 వస్తువాహనాలు, గౌరవస్తులసహాయం

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

మీ స్వంత పనుల కోసం మీరు ఇతరుల సహాయానికి ఎదురు చూస్తుంటారు. మీకు సహాయం చేసే కొంతమంది మీ సహాయంకోసం వేచిస్తారు. కొన్ని సందర్భాలలో మిమ్మల్ని మీరు మరచి మాట్లాడుతారు. డబ్బుచేతికి వచ్చినట్టు వచ్చి మాయమైపోతుంది కుటుంబంలో కార్యాలస్థితి ఆరోగ్యం బాగుండదు. నౌకర్లు వంటివారి వల్ల ఉపద్రవాలు రాకుండా జాగ్రత్తపడాలి కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. వృత్తి వ్యాపారాలు అశాంతికల్గించును. ఉద్యోగంలో తెలవు పెట్టవలసి వస్తుంది. 5 నుంచి 8 శుభవార్తలు, పుణ్యకార్యాలు, విలాస కాలక్షేపం, కార్యజయం 9 10 నిందలు, డబ్బుఖర్చు త్రిప్పట, 11 సంతోషం, ప్రజాసన్మానం, గౌరవస్తుల దర్శనం.

తుల

(చిత్త 3, 4; స్వాతి, విశాఖ 1, 2, 3)

ఈ వారంలో మీరు ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి ప్రయాణాలలో గాయాలుతగిలే సూచనలున్నవి మీరు ఎంత సహృదయంతో నౌకర్లతో వ్యవహరించినా మిమ్మల్ని అందరూ అపార్థం చేసుకుంటారు, డబ్బు పరికందు కూడా మీకు సుఖం ఉండదు. అంచనాలకు మించిన ఖర్చులు సిద్ధంగా ఉంటాయి. బంధు మిత్రుల దగ్గరనుంచి శుభవార్త వింటారు. కొన్ని సందర్భాలలో నష్టం కూడా కలుగవచ్చు స్థిరాస్తి ప్రయత్నాలకు అనుకూలత తక్కువ. విద్యావిషయాలలో అశ్రద్ధ కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో బాధ్యతలు పెరుగును ఉద్యోగంలో విశ్రాంతి ఉండదు, 5, 6 వివాదాలు, అశాంతి, వృథా ఆశలు, 7 నుంచి 10 కార్యసాధన, విందులు, మనోధైర్యం, ధనలాభం, 11 డబ్బు ఖర్చు, అడ్డంకులు త్రిప్పట.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారం అంతా మొత్తం మీద అనుకూలంగా ఉంటుంది. కార్యక్రమాలు ధైర్యంతో సాగిస్తారు, ధనాదాయంలో అభివృద్ధి కల్గుతుంది, పది మందిలో గౌరవం సంపాదిస్తారు, అధికారుల సహాయం పొందుతారు, కుటుంబ ఖర్చుల పెరుగును. ఇతరులతో మాట పట్టింపులకు పోవద్దు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, మిత్రుల శుభ కార్యాలలో మీరు బాధ్యత వహిస్తారు. త్రిప్పట ఎక్కువగా ఉంటుంది వృత్తి వ్యాపారాలు లాభదాయకం ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలించును 5 నుంచి 8 విరోధాలు, ప్రయాణాలు డబ్బు ఇబ్బందులు, కార్యక్షేత్రం, అనారోగ్యం, కోపం, 9, 10, 11 విందు కార్యజయం, అధికారుల ఆదరణ, ధనప్రాప్తి, మనోల్లాసం,

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈ వారంలో శ్రమ ఎక్కువగా అన్నా చివరకి మీ కృషి ఫలిస్తుంది. ఖర్చులు ఉంటుంది చిక్కులు పరిష్కారమవుతాయి, మీకు గొప్ప హోదాలో ఉన్న అధికారులు మాట సహాయం చేస్తారు. మీతో నమ్మకంగా తిరిగే వ్యక్తులు మీకు ఇబ్బంది పెట్టడానికి ఎత్తులు వేస్తారు. కుటుంబ ఖర్చుల తగ్గించలేరు, కోర్టు వ్యవహారాలలో గెలుపుపొందుతారు. పిల్లల ఆరోగ్యం బాగుండదు. విలువగల వస్తువులు కొంటారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండవు, ఉద్యోగంలో అనుకూలత మార్పులు వచ్చును. 5, 6 వాహనసుఖం, దైవచింతన, పుణ్యకార్యాలు గౌరవ 7 నుంచి 10 అనారోగ్యం అకాలభోజనం, డబ్బు ఖర్చు, వివాదాలు 11 కార్యజయం, అధికారుల దర్శనం,

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మీ మాటకు విలువ పెరుగుతుంది. పదిమందిలో గౌరవం పెరుగుతుంది. మీరు చేసే పనులకు సహాయపడే మనుష్యులు మీ వెంబడి ఉంటారు, శ్రమ ఎక్కువగా ఉంటుంది. స్థిరాస్తి లావాదేవీలలో అనుకూలత డబ్బు రాబడి పెరుగుతుంది. పుణ్య శుభకార్యాలకు డబ్బు ఖర్చు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో గెలుపుపొందుతారు. వృత్తి వ్యాపారాలలో ఎదురు పట్టుబడి పెడతారు. ఉద్యోగంలో పిద్దగా వచ్చే మార్పులుండవు. సంతాన ఆరోగ్యం బాగుండదు. 5 నుంచి 8 శుభవార్తలు, విందులు, ధనలాభం, పెద్దలదర్శనం కార్యజయం, 9 10, 11 వివాదాలు శత్రుల నిద్రాహారాలు, పనిష్టం అపాయాలు.

కుంభం

(ధనిష్ట 3, 4; శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారంలో శ్రమ ఎక్కువగా పడుతుంది ఉంటుంది. గౌరవం కాపాడుకోవడం కోసరకు డబ్బు ఖర్చు కలుగుతుంది కోర్టు వ్యవహారాలలో నష్టం వచ్చే సూచనలున్నవి. స్థిరాస్తి గురించి అభివృద్ధి పరిచేస్తారు. బంధువులతో విభేదాలు వచ్చును. అనవసరమైన త్రిప్పట, ప్రయాణాలు చేస్తారు, రావలసిన డబ్బు వసూలానికి అందదు, ఇతరుల వ్యాపారాలు పైన వేసుకోవద్దు, గౌరవానికి లోటుండదు, వృత్తి వ్యాపారాలలో సుఖం ఉండదు. ఉద్యోగం మామూలుగా గడిచిపోతుంది. 5, 6 అశాంతి, మనోభీతి, శత్రుభయం, 7 నుంచి 10 దైవచింతన, గొప్పవారి సహాయం వినోదాలు, ధనలాభం, 11 అనారోగ్యం, త్రిప్పట, వస్తు ధననష్టం.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర, రేవతి)

మా వ్యవహారాలకు అనుకోకుండా కొన్ని ఆటంకాలు వస్తాయి. ఇందుకు తోడు శత్రువుల ప్రయత్నం కూడా కొంత ఉంటుంది. మీ నేర్పరితనం మిమ్మల్ని చిక్కులలో ఇరుక్కోకుండా తప్పిస్తుంది, వృథా ప్రయాణాలు చేస్తారు. వస్తువాహనాల నిమిత్తం డబ్బు ఖర్చుపుతుంది. బంధువుల దగ్గరనుంచి ఆశాంతికరమైన వార్తలు వచ్చును, అధికారులతో అభిప్రాయ భేదాలు వచ్చును. వృత్తి వ్యాపారాలలో శాంతిఉండదు. ఉద్యోగంలో మీరు అనుకున్నట్లు జరుగదు, 5 నుంచి 8 బంధుమిత్ర విరోధం, డబ్బు ఖర్చు, స్థిరాస్తి పేచీలు, లాభం లేని ప్రయాణాలు, మోసభీతి, 9, 10, 11 పరోపకారం ధన ప్రాప్తి, విలాస కాలక్షేపం, కార్యజయం, విందులు.

సామ్రాజ్య తత్వానికి స్వస్తి చెప్పించిన మహానుభావుడు

న్యూయార్కు సభలో గాంధీజీకి మీనన్ జోహార్లు

న్యూయార్కు, అక్టోబర్ 2

మహాత్మా గాంధీ 89వ జన్మదినోత్సవం యిచట సామూహికంగా జరుపబడింది. ఆ సమావేశానికి హాజరైన 28 మంది లోనూ ఐక్యరాజ్య సమితికి చెందిన భారతీయోద్యోగులు కూడా ఉన్నారు.

భారతదేశ రక్షణ శాఖా మంత్రి, ఐక్యరాజ్య సమితి ప్రతినిధి వర్గ నాయకుడు అయిన శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఆ సమావేశంలో మహాత్ముని విశేష గుణాలను ఆకర్షిస్తూ కొద్దిగా ప్రసంగించారు

శ్రీ మీనన్ తన ప్రసంగాన్ని ముగిస్తూ "గాంధీజీ చరిత్రాత్మకమైన ఒక మహాద్భుత విషయాన్ని సాధించారు అంత పనిని యింత వరకు యెవ్వరూ చెయ్యలేదు, ప్రపంచ సామ్రాజ్యాలన్నింటిలోకి మహా శక్తివంతమైన దేశాన్ని పరస్పర స్నేహ సౌహార్దాలతో జీవించటానికి నిర్ణయించుకునే దేశంగా తయారు చేయటమే అయన చేసిన మహాద్భుత చర్య" అని ఉద్ఘాటించారు.

"ప్రయత్నం చేస్తే మనకీ మనిషికీ మధ్య, దేశాల మధ్య సుస్థిర సంబంధాలను నెలకొల్పటమూ, ప్రపంచాన్ని యదార్థానికి దాని ఖామందులైన సామాన్య ప్రజానీకానికి అప్పగించటమూ అన్నవి సంభవమే" అని కూడా వారు ఆ సందర్భంలో విశద పరిచారు.

పై సమావేశం, అమెరికా లోని భారతీయ సమితి, నాన్ డినామి నేషనల్ చర్చి, రెండింటి ఆధిపత్యానా జరిగింది.

—

ఆసియా, ఆఫ్రికా వర్గ సమావేశం

దూరప్రాచ్య పరిస్థితిని చర్చించటానికి

న్యూయార్కు, అక్టోబరు 2

దూరప్రాచ్యంలోని విషమ పరిస్థితి గురించి చర్చించటానికి 29 రాజ్యాల ఆసియా-ఆఫ్రికా వర్గం రేపు సమావేశం కాబోతున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా యీనాడు తెలియవచ్చినది,

దూరాన ఉన్న ద్వీపాలకు సంబంధించిన తగాయిదాల పరిష్కారానికి తగిన నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు చేయటానికి యిది అనుకూలమైన సమయమని పై మండలి భావిస్తున్నట్లు ఆ వర్గాల ద్వారా తెలియవస్తుంది.

ఆసియా-ఆఫ్రికా వర్గం జరిపే యీ సమావేశానికి పోర్టు ఫోలియో లేని మలయా మంత్రి డా॥ ఇస్మాయిల్ బిన్‌తో అబ్దుల్ రహమాన్ అధ్యక్షత వహిస్తారు.

...దులు, ధనలాభం, పెద్దలదర్శనం కార్యజయం, 9 10,11 వివాదాలు శత్రుల నిద్రాహారాలు, పనిష్టం అపాయాలు.

కుంభం

(ధనిష్ట 3, 4; శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఈ వారంలో శ్రమ ఎక్కువగా పడుతుంది ఉంటుంది. గౌరవం కాపాడుకోవడం కోసరకు డబ్బు ఖర్చు కలుగుతుంది కోర్టు వ్యవహారాలలో నష్టం వచ్చే సూచనలున్నవి. స్థిరాస్తి గురించి అభివృద్ధి పరిచేస్తారు. బంధువులతో విభేదాలు వచ్చును. అనవసరమైన త్రిప్పట, ప్రయాణాలు చేస్తారు, రావలసిన డబ్బు వసూలానికి అందదు, ఇతరుల వ్యాపారాలు పైన వేసుకోవద్దు, గౌరవానికి లోటుండదు, వృత్తి వ్యాపారాలలో సుఖం ఉండదు. ఉద్యోగం మామూలుగా గడిచిపోతుంది. 5, 6 అశాంతి, మనోభీతి, శత్రుభయం, 7 నుంచి 10 దైవచింతన, గొప్పవారి సహాయం వినోదాలు, ధనలాభం, 11 అనారోగ్యం, త్రిప్పట, వస్తు ధననష్టం.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర, రేవతి)

మా వ్యవహారాలకు అనుకోకుండా కొన్ని ఆటంకాలు వస్తాయి. ఇందుకు తోడు శత్రువుల ప్రయత్నం కూడా కొంత ఉంటుంది. మీ నేర్పరితనం మిమ్మల్ని చిక్కులలో ఇరుక్కోకుండా తప్పిస్తుంది, వృథా ప్రయాణాలు చేస్తారు. వస్తువాహనాల నిమిత్తం డబ్బు ఖర్చుపుతుంది. బంధువుల దగ్గరనుంచి ఆశాంతికరమైన వార్తలు వచ్చును, అధికారులతో అభిప్రాయ భేదాలు వచ్చును. వృత్తి వ్యాపారాలలో శాంతిఉండదు. ఉద్యోగంలో మీరు అనుకున్నట్లు జరుగదు, 5 నుంచి 8 బంధుమిత్ర విరోధం, డబ్బు ఖర్చు, స్థిరాస్తి పేచీలు, లాభం లేని ప్రయాణాలు, మోసభీతి, 9, 10, 11 పరోపకారం ధన ప్రాప్తి, విలాస కాలక్షేపం, కార్యజయం, విందులు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉప్పుగూడ్ ఫోన్: 42556

శనివారం 4-10-1958

సన్నబియ్యం కొ॥	65-0-0	74-0-0
దొడ్డు బి॥	57-0-0	58-0-0
బి॥ అక్కుల్లు	60-0-0	68-0-0
19 వ నెంబరు	59-0-0	62-0-0
గొట్టె బియ్యము	51-0-0	52-0-0
24 నెంబరు బి॥	67-0-0	68-0-0
కుసుమ బి॥	62-0-0	62 8-0
ఢిల్లీ గోధుమలు బి॥	84-0-0	---
కె. 12 బియ్యం	64-0-0	65 0-0
తొన్నలు-తెల్లని	40-0-0	48-0-0
చట్టి	40-8-0	41-4 0
పచ్చ	39-4-0	---
పసుపు	52-0-0	59-0-0
కందులు	61-0-0	65 0-0
ఎర్రకందులు చి॥	55-0-0	63-0-0
పెసలు	47-8-0	53-10-0
మినుములు కొ॥	48-8-0	51-0-0
శనగలు	57-0-0	58-0-0
ఉలవలు	66-0-0	68-0-0
బెల్లం	48-0-0	52-0-0
ఎస్. కె. కె.	66-0-0	---
మిర్చి	175-0-0	210-0-0
చింతపండు	56-0-0	74-0-0
ఉల్లిగడ్డ	25-0-0	26 0-0
గోధుమలు	80-0-0	85-0-0
కుసుమలు	45-0-0	48-0-0
నువ్వులు	92-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	64-0-0	78-0-0
ఆముదాలు	61-14-0	---
పత్తిగింజలు	37-0-0	38-0-0
నూనె 12 సేర్లు	18-4-0	---
కందిపప్పు పె॥	84-0-0	87-0-0
కందిపప్పు చి॥	75-0-0	83-0-0
మినప పప్పు	66-0-0	68-0-0
పెసర పప్పు	65-0-0	80-0-0
శనగపప్పు	69-0-0	69-8-0
సిరశనగపప్పు	71-0-0	84-0-0
లంకపప్పు	70-0-0	71-0-0
ధనియాలు	37-8-0	52-8-0
యిలాతికాయ	45-0-0	47-0-0
కొర్రలు	35-0-0	37-0-0
యెర్రజొన్నలు	94-8-0	---
తెల్ల పులవలు	50-0-0	---
యిప్పపలుకు	66-0-0	---
యెల్లిగడ్డ	10-12-0	12-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు
సిద్దిఅంబర్ బజారు హైదరాబాద్-వ
4-10-1958

తేజాపు బంగారం	107-25
కిసాన్ మార్కు బిల్లలు	107-75
వెండి తు॥ 100 కి	186-00
వెండి తు॥ 1 కి	1-57
నవరసు	71.00

—

'పాక్' దొంగలకు, భారతీయ రక్షణ దళానికీ మధ్య సంఘర్షణ

ఇద్దరు పాకిస్తానీయులు మరణించినట్టు వార్త

జమ్మూ, అక్టోబరు 3

కాశ్మీర్ నుంచి పాకిస్తాన్‌కు దొంగతనంగా సరుకులు చేరవేస్తున్నట్టు అనుమానింపబడిన ఇద్దరు పాకిస్తానీయ భారత పాకిస్తాన్ సరిహద్దు ప్రదేశమైన నందపూర్ వద్ద భారత సరిహద్దు రక్షణ దళ భటులు కాల్చి చంపారు.

నందపూర్ యిచటికి 20 మైళ్ళ దూరంలో ఉంది, పాకిస్తాన్‌కు చెందిన కొందరు దొంగ వ్యాపారస్తులు ఆ సరిహద్దు ప్రాంతం నుంచి పారిపోతూ ఉండగా భారతీయ దళం వారికి సవాలు చేసిందనీ, వెంటనే వారు కాల్పులకుపక్రమించారనీ, ఆ మీద స్వప్రాణ రక్షణార్థం భారతీయ దళం తిరిగి కాల్పులు జరిపిందనీ, ఆ కాల్పులలో యిద్దరు పాకిస్తానీలు మరణించారనీ. మిగిలినవారు పారిపోయారనీ ఈ సందర్భంలో తెలుస్తోంది.

బ్రిటన్‌లో ఎన్నికల వాతావరణం

స్కార్బరో (ఇంగ్లండ్). అక్టోబరు 3

బ్రిటిష్ కార్మిక పక్షీయులు తమలో తమకున్న భేదాభిప్రాయాల నన్నింటినీ మరగునపరచుకొని సాధారణ ఎన్నికలలో పోటీ చేయటానికి నిర్ణయించుకొని తమ వార్షిక సమావేశాన్ని యీరోజున ముగించుకున్నారు.

పార్లమెంటు కనుక రెండేలలో రద్దు చేయబడే పక్షంలో కన్సర్వేటివ్‌లమీద జయం సాధించటం కష్టమన్న అభిప్రాయం పోలిటిస్టులలో ఆశా ఉండనే ఉంది. కాకపోతే వార్షిక సమావేశానికి ముందున్నంత నిరాశ వారిలో ఇప్పుడు కనబడటం లేదు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ

పని పేరు:- గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నర్సుల వసతిగృహము మీద మొదటి అంతస్తు నిర్మించుట.

పైన ఉదహరించిన పనికి సీలు చేసిన టెండర్లు యల్. యస్. ఫారములో విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు యింజనీరు వారిచే వారి ఆఫీసులో ది 28-10-58 తేదీ సాయంత్రము 4 గం. ల వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగు యింజనీరు గారికి దరఖాస్తు పెట్టుకొనవలెను.

1. టెండరు ఫారములు ఖరీదు ... రు 10-20 న.పై.
2. ప్రతిభద్రతావసు ... రు 5 400
3. అదనపు ధరావతు ... రు 5,400
4. టెండరు ఫారముల నిమిత్తం దరఖాస్తులు అందు తేది ... 20-10-58

సం. సి. కృష్ణారెడ్డి
సూపరింటెండింగు ఇంజనీ

అంతర్యుద్ధ ప్రమాదం తప్పినట్టే

బర్మా అభిజ్ఞవర్గాల విశ్వాసం

రంగూన్, అక్టోబర్ 3

బర్మాలో సాధారణ ఎన్నికలు జరిపించటానికిగాను ప్రధాని శ్రీ యు న అధికారాన్ని సర్వసేనాని జనరల్ నే విన్‌కు అప్పగించటం వల్ల దేశంలో అంతర్యుద్ధ ప్రమాదం తప్పినదని ఇక్కడ అభిజ్ఞవర్గాల వారు నేడు వ్యాఖ్యానించారు.

ఈ సంవత్సరారంభంలో అధికార పక్షమైన ఎ.ఎఫ్.పి.ఎఫ్.ఎల్.లో చీలికలు రావటం ఆతరువాత శీఘ్రమే కమ్యూనిస్టుల సమర్థనతో ప్రధాని బావటంవల్ల కమ్యూనిస్టులు అధికారంలోకి రాగలరని పార్టీలోని కమ్యూనిస్టు వ్యతిరేక వర్గంవారు భయపడ్డారు.

ఇదే సమయంలో కమ్యూనిస్టు వ్యతిరేకవర్గం సైన్యం అండదండలతో కుట్ర చేయటానికి ప్రయత్నిస్తున్నారని భావించి, శ్రీ యు ను మంత్రి మండలి సభ్యులు వారికి తోచిన జాగ్రతచర్యలు గైకొనటం ప్రారంభించారు సైనిక విప్లవానికి ప్రయత్నించారని చెప్పబడుతున్నవర్గానికియుబాస్వే ఉక్యాన్‌యెయిన్‌లు నాయకులు యు ను ప్రకటనకు ముందు జరిగిన భద్రతా చర్యలుకూడా సైనిక తిరుగుబాటు జరగనున్నదని సూచించినది తుపాకులు గల వారందరి వద్దనుంచి ఆయుధాలు వశపరచుకొనబడినవి. అక్రమంగా విహరించే విమానాలను పడగొట్ట టానికి రంగూన్ నగరంచుట్టూ విమాన విధ్వంసక శతఘ్నులు ఏర్పాటు చేయబడినవి. గత వారం శ్రీ యు ను రంగూన్‌కు తిరిగి వచ్చేటప్పటికే దేశంలో ప్రమాద పరిస్థితి ఏర్పడినదని అభిజ్ఞవర్గాల వారు వెల్లడించారు. రాజకీయ వత్యాసాల వైరుధ్యాల వల్ల ఏర్పడిన ఈ పరిస్థితినిగూర్చి శ్రీ యు ను తన సహచరులతోనూ, సైనికాధికారులతోనూ చర్చించారు. జనరల్ నే విన్‌కు అధికారాన్ని దత్తం చేయాలన్న నిర్ణయం గత గురువారం నాడు గైకొనబడినది. శ్రీ యు ను పై నిర్ణయాన్ని గైకొన్న తరువాత దేశంలో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నది.

కమ్యూనిస్టుల పక్షమైన నేషనల్ యునైటెడ్ ఫ్రంట్ మాత్రం దానిని వ్యతిరేకించినది. శ్రీ యు ను ఈచర్యను గైకొనటానికి అమెరికన్ ఇంపీరియలిస్టులు కారణమని వీరు వ్యాఖ్యానించారు. జనరల్ నేవిన్ అధికారంలోకి రావటం కమ్యూనిస్టులకు చావుదెబ్బగా భావించబడుతున్నది.

మహారాష్ట్రోద్యమం

మైసూరులో కొన్ని ప్రాంతాలను బొంబాయిలో చేర్చటానికి

బెల్గాం, అక్టోబరు 4

ప్రస్తుతం మైసూరు రాష్ట్రంలో ఉన్నటువంటివీ, అధిక సంఖ్యాకులు మరాఠీ భాషను మాట్లాడేటటువంటివీ కొన్ని సరిహద్దు ప్రాంతాలను బొంబాయిలో చేర్చే ఉద్దేశంతో నవంబరు 1వ తేదీన ప్రారంభింపబడనున్న ఉద్యమానికి ప్రాతిపదికగా నిన్నటి సాయంత్రం యిక్కడ ఒక బహిరంగ సభ జరిగినది.

ఆ సందర్భంలో, అసెంబ్లీ సభ్యుడు శ్రీ బి. ఆర్. సుంతంకర్ మాట్లాడుతూ ఆ సమస్య రాయబారాల ద్వారా పరిష్కరింపబడుతుందన్న ఉద్దేశంతో ప్రజలు నిర్లక్ష్యంగా ఉండరాదని ఉద్బోధించారు.

"మహారాష్ట్రులు సాగించే ఉద్యమ ప్రాశస్త్యాన్ని తగ్గించటానికి కన్నడిగులు పరి ఉద్యమాన్ని ప్రారంభించటానికి ఆలోచిస్తున్నారు. అందుకనే సంయుక్త మహారాష్ట్రోద్యమంలో ప్రజలు అధిక సంఖ్యాకులుగా చేరవలసి ఉన్నది" అని కూడా ఆ సందర్భంలో శ్రీ సుంతంకర్ హెచ్చరిక చేశారు.

పైసభలో శ్రీయుతులు లక్ష్మణ రావు బిజ్జే, డాక్టర్ జి. యస్. కౌడాకర్, కృష్ణమేనన్ బాబూ రావూర్ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పురావస్తు ప్రదర్శనం

అక్టోబరు 9 వ తేదీ నుంచి

హైదరాబాదు అక్టోబరు 3

నాగార్జున కొండవద్ద, లోథాల్ వద్ద, భారత దేశంలోని యితర ప్రాంతాలలోనూ జరిగిన త్రవ్వకాల వలన యీ మధ్య బయట పడ్డ పురాతన వస్తువులు అక్టోబరు 9 వ తేదీనుంచి మూడు రోజులపాటు యిచ్చట ప్రదర్శింపబడతాయి. ఈ ప్రదర్శనం పురావస్తుశాఖ కేంద్ర సలహా సంఘ సమావేశ సందర్భంలో యేర్పాటు చేయబడుతుంది.

ఈ సమావేశానికి దేశం నలుమూలలనుంచి, కాశ్మీర్, అస్సాంల నుంచి కూడా పురావస్తు శాస్త్రజ్ఞులు వస్తారని భావింపబడుతోంది.

పైసమావేశానికి కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన శాఖా మాత్యులు ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహిస్తారు, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రదర్శనను ప్రారంభిస్తారు.

సమావేశానికి, ప్రదర్శనకూ సంబంధించిన యేర్పాట్లను పరిశీలించటానికి పురావస్తు పరిశోధన శాఖ డిప్యూటీ డైరెక్టరు జనరల్ డా॥ శ్రీ బి కృష్ణస్వామి యిక్కడికి నిన్నటి రోజున వచ్చారు.

పురావస్తు శాఖకు చెందిన ప్రతి శాస్త్రీయ విషయాన్ని, దానికి సంబంధించిన పరిపాలనా వైజ్ఞానిక విషయాలనూ పరిశీలించటానికి అనువుగా ఒక పెద్ద కార్యక్రమాన్ని సలహా సంఘం ముందు ఉంచబోతున్నట్లు కూడా యీ సందర్భంలో తెలుస్తోంది.

పురావస్తు శాఖ డైరెక్టరు జనరల్ డా॥ సి.ఎ ఘోష్, జాయింట్ డైరెక్టరు జనరల్ శ్రీ బి.సి.పాచ్, ఛాత్రాలు రేపు ఉదయాన యిక్కడికి రాబోతున్నారు,

ఈ సమావేశంలోనూ, ప్రదర్శనలోనూ పాల్గొనటానికి, ఈ మధ్యనే ఐరోపా పర్యటనను పూర్తి చేసుకొని వచ్చిన ఆర్కియలాజికల్ కెమిస్టు డా॥ పరమశివన్ కూడా యిక్కడ ఉన్నారు.

డా॥ పరమశివన్, స్మారక చిహ్నాలనూ, ప్రదర్శనశాల వస్తువులనూ జాగ్రత్త చేయటానికి సంబంధించిన అంతర్జాతీయ సంస్థ కార్యవర్గ సభ్యుడుగా యీ మధ్యనే యెన్నుకోబడ్డారు.

ఈ పురావస్తు ప్రదర్శనను జయప్రదంగా తయారు చేయటానికి ఆంధ్ర ప్రదేశ్ పురావస్తు శాఖ డైరెక్టర్ డా॥ సి. శ్రీనివాసాచారి యెంతగానో కృషి చేస్తున్నారని తెలుస్తోంది.

సమతా సాధనకు దక్షిణాఫ్రికా కృషి

ప్రధాని వెర్‌వోర్డు వివరణ

ప్రిటోరియా, అక్టోబరు 2

'వివిధ జాతులు రంగుభేదం లేకుండా యెవరి రంగాలలో వారు అభివృద్ధి చెందటానికి అనుకూలంగా ఉండే స్వేచ్ఛాయుతమైన ప్రజాస్వామిక్యాన్ని నెలకొల్పడమే మా జాతీయ పథం యొక్క ప్రధానాశయం' అని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ హెన్‌డ్రిక్ వెర్‌వోర్డు నేడిక్కడ ప్రకటించాడు.

కేప్ టౌన్‌లో జరిగిన పార్లమెంటు సమావేశానికి హాజరై తిరిగి వచ్చిన ప్రధానికి ప్రజలు ఘనమైన స్వాగతాన్ని సమర్పించారు. ఆ సందర్భంలో వారి నుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని వెర్‌వోర్డు తన ప్రభుత్వాశయాన్ని వివరిస్తూ, ప్రపంచాభిప్రాయం అందుకు భిన్నంగా ఉన్నా సరే అది జరిగి తీరుతుందని ఉద్ఘాటించాడు.

బిటన్‌లో ఎన్నికలు

శీతాకాలంలో జరగవని మాక్మిలన్ ప్రకటన

లండన్, అక్టోబరు 2

ఈ శీతాకాలంలో యిక్కడ ఎన్నికలు జరగవని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేటి రాత్రి ప్రకటించారు

ప్రజాసామాన్యంతో పరిచయం లేగించుకునే ఉద్దేశంతో బ్రిటిష్ ప్రధాని యీ మధ్య మూడున్నర రోజులపాటు పర్యటన జరిపి వచ్చారు. ఆయన ఒక టెలివిజన్ ప్రసంగంచేస్తూ పైవిషయాన్ని వెల్లడించారు.

దూరప్రాచ్యంలో బ్రిటిష్ విధానం యేమిటి? అన్న ప్రశ్నలకు బ్రిటిష్ ప్రధాని సమాధానము చెప్పటానికి నిరాకరించారు. కాని, 'అక్కడ పరిస్థితి కొంత ఆందోళనంగానే ఉన్నది' అన్నారు.

మరో 10 మంది అరెస్టు

మెడాన్, అక్టోబర్ 3

మెదక్ జిల్లాలోని పాపన్నపేట నుంచి ఆదివారం, హైదరాబాదు నగరంలోని కొత్తగూడ స్వతంత్ర పేటకుల సమితి సభ్యులు నిత్యావసరాలపై యీ రోజున అరెస్టు చేయబడ్డారు.

Printed and Published by
Srimati Seeta Yudhvir at
VIRMILAP PRESS
Mukarramjahi Road,
Hyderabad,
Editor:
K. S. Subrahmanyam

పాఠ్యగ్రంథాల స్థాయీ అభివృద్ధికి నిర్ణాయక కమిటీ సలహాలు

పరిశీలనకు పంపిన పుస్తకాలలో అనేక అవకతవకలున్నట్లు నివేదికలో వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 4

శిక్షణ పాఠశాలలతోసహా రాష్ట్రంలోని అన్నిప్రాథమిక సెకండరీ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను నిర్ణయించే ఆంధ్ర పాఠ్యపుస్తకాలకమిటీ 1951 నుంచి 57 వరకు మూడుసంవత్సరాలకు సమర్పించిన నివేదికలో తాను పరిశీలనకు సమర్పించిన కొన్నిపుస్తకాలు, దేశ రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులలోవచ్చిన మార్పులకు సరిపోవునట్లుగా తయారుచేసిన పాఠ్య ప్రణాళికను జాగ్రత్తగా పరిశీలించక' పరిశీలించినా అర్థంచేసుకోక వ్రాయబడినట్లుగా తోస్తున్నదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినది.

కమిటీ అనేక లోపాలను ఎత్తిచూపినది. గ్రామర్ పుస్తకాలలోనే బోలెడన్ని గ్రామర్ తప్పులున్నాయి. పాత దేశపటాలు తొలగించి, కొత్తవి చేర్చబడలేదు. గణితం పుస్తకాలలో కొన్ని ప్రశ్నలకు ఇచ్చిన జవాబులలో తప్పులున్నాయి. ఈ పుస్తకాలను సవరణల నిమిత్తం తిప్పి పంపివేస్తే కొన్ని సందర్భాలలో పుస్తకంపేరు రచయితపేరు, మాత్రం మార్చివేసి, వాటినే తిరిగి పరిశీలనకు పంపటం కూడా జరిగిందని కమిటీ వెల్లడించినది

పుస్తకాల స్థాయి అభివృద్ధిపరచటానికి కమిటీ సూచించిన సలహాలుఇవి:

భాష సులభంగాను నిర్దుష్టంగాను తికమకలు లేకుండాను ఉండాలి. ప్రత్యేక యుగాలలో జరిగిన కథలు వాసిపట్టుతు కాలవ్యతిక్రమణ జరగకుండా చాలా శ్రద్ధ వహించాలి ప్రణయం అతిగా ఉన్న కథలను చేర్చకూడదు.

సహకారోద్యమంపై ఆచార్య భావే అభిప్రాయం

ప్రస్తుతం పేదలకు ఉపకరించటంలేదని ప్రకటన

అంక్లేశ్వర్, అక్టోబర్ 4

"ఈనాడు దేశంలో ఉన్న సహకారోద్యమం పేద ప్రజలకూ భూమిలేని వ్యవసాయదారులకూ మేలు చేకూర్చేదిగా లేదు"అని ఆచార్య వినోబా భావే యీరోజున యిచ్చట జరిగిన సహకారోద్యమ కార్యకర్తల సమావేశంలో ఉద్ఘాటించారు.

"భూమి మీది స్వామికత్వం తొలగిపోయి. అది సమిష్టి ఆస్తిగా తయారైనప్పుడే కిసానులు యీ ఉద్యమంలో చేర గలుగుతారు

"నేనిలా అన్నానని ఉద్యమ సేవకుల ఆశయాలు మంచివి కావని అర్థం చేసుకోరాదు. కాని, వారు తప్పుత్రోవలో నడుస్తున్నారు. అందువల్లనే వారు కోరిన సత్ఫలితాలు లభించకుండా ఉన్నాయి" అని కూడా భూదానోద్యమ నాయకుడైన ఆచార్య వినోబా భావే పైసభలో వెల్లడి చేశారు.

అవిభక్త పంజాబ్ ఆస్తి, అప్పుల పంపకం

పెక్కు వివాదాల పరిష్కారం

సిమ్లా, అక్టోబర్ 4

గడచిన 11 సంవత్సరాలనుంచి అపరిష్కృతంగా నిలిచి ఉన్నటువంటి అవిభక్త పంజాబ్ రాష్ట్ర ఆస్తి అప్పుల పంపకానికి సంబంధించిన వివాదాలలో పెక్కువాటి పరిష్కారం విషయంలో ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదిరినదని తెలుస్తున్నది.

మొన్న సాయంత్రం ముగిసిన పంజాబ్ విభజన మండలి సమావేశంలో పై ఒప్పందం జరిగినది.

ఫోర్డు ఫౌండేషన్ సూత్రనాధ్యక్షుడు

ఎం. జాన్ మెక్‌లాయ్ పేరు సూచింప బడినట్లు వార్త

న్యూయార్కు, అక్టోబర్ 3

ప్రపంచ మంతటిలోనూ భాగ్యవంతమైన ధర్మసంస్థ 'ఫోర్డు ఫౌండేషన్' అధ్యక్షుడుగా పూర్వం జర్మనీలో అమెరికన్ హైకమిషనర్‌గా పనిచేసిన, జాన్ మెక్‌లాయ్ పేరు సూచింపబడినది.

మెక్‌లాయ్ వయసు 62 సంవత్సరాలు. ఆయన యింతవరకు చేసిన మన్‌హాటన్ బ్యాంకుకు అధ్యక్షుడుగా ఉంటున్నారు.

ఇంతవరకు ఫోర్డు ఫౌండేషన్ కు అధ్యక్షులుగా పాచ్. రోవాన్ గైతర్ పనిచేస్తున్నారు.

ఫోర్డు ఫౌండేషన్‌కు 2 వేల మిలియన్ డాలర్ల ఆస్తి ఉంది.

500 గ్రామాలలో రాబీ ఉద్యమం

గుంటూరు కలెక్టర్ వివరణ

గుంటూరు, అక్టోబరు 4

గుంటూరు జిల్లాలోని 500 గ్రామాలలో అక్టోబరు 10వ తేదీ నుంచి రాబీ ఉద్యమం ప్రారంభించవలసి ఉన్నదని యీ లోజున యిక్కడ జరిగిన ఒక పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టర్ గారు తెలియచేశారు.

ఈ ఉద్యమానికి కావలసిన సిబ్బందీ, అధికార వర్గమూ నియమితమైనదనీ అయా గ్రామాలకు సరఫరా చేయవలసిన సల్ఫర్ (గంధకం) కలిపిన ధాన్యపు విత్తులూ, రాగి, వరి, జొన్న విత్తులూ కేటాయించటం జరిగిందనీ కూడా ఆ సందర్భంలో అయన తెలియచేశారు

వ్యవసాయ శాఖ వద్ద ఉన్న వ్యవసాయపు పనిముట్లు అన్నీ ఆ ఉద్యమ సమయంలో రైతుల ఉపయోగార్థం యివ్వబడతాయని కూడా కలెక్టర్ గారు వెల్లడి చేశారు.

మనిషితో ఉపగ్రహం

సోవియట్ శాస్త్రజ్ఞుల నిర్విరామ కృషి

మాస్కో, అక్టోబర్ 4

సోవియట్ శాస్త్రజ్ఞులు మానవ నిర్మిత ఉపగ్రహం మొదటి స్పుత్నిక్‌ను అంతరిక్షం లోనికి వదలి సరిగా నేటికి సంవత్సరమైనది.

మానవుడితో ఒక ఉపగ్రహాన్ని అంతరిక్షం లోకి పంపి, మరొక ఘన విజయం సాధించాలని ఇప్పుడు సోవియట్ శాస్త్రజ్ఞులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇది కొద్ది సంవత్సరాలలో సాధ్యమని ఇటీవల ప్రొఫెసర్ పెట్రోవిచ్ అన్నారు,

అంతరిక్షంలో కొంత కాలం ప్రదక్షిణాలు చేసి తిరిగి భూమిపైన గాని, లేక ఇతర గ్రహాలపైన గాని పడినప్పుడు మండిపోని విధంగా సోవియట్ శాస్త్రజ్ఞులు ఇప్పుడు ఉపగ్రహాలను నిర్మించగలరని నిన్న 'ప్రవదా' పత్రిక ప్రచురించిన ఒక వ్యాసంలో ప్రొఫెసర్ క్లాడిమర్ డోబ్రోన్రవోల్ వ్రాశారు.

మొదటి స్పుత్నిక్ అంతరిక్షం లోకి పంపబడి ఇప్పటికి సంవత్సరమైనది. నిన్నటికి మూడవ స్పుత్నిక్ భూమి చుట్టూ 1942సార్లు ప్రదక్షిణాలు చేసినదని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించినది, అంటే ఇది ఇంత వరకు 5 62 60,000 మైళ్ళు ప్రయాణించినది. మొదటి స్పుత్నిక్ మొత్తం 8,75,00,000 మైళ్ళు, రెండవ స్పుత్నిక్ 6,85,00,000 మైళ్ళు ప్రయాణించాయి, మొదటి స్పుత్నిక్ భూమి చుట్టూ 1400 సార్లు ప్రదక్షిణాలు చేసినది, రెండవ స్పుత్నిక్ 2870 సార్లు ప్రదక్షిణాలు చేసినది. మూడవ స్పుత్నిక్‌లోని ట్రాన్స్‌మిటర్ యంత్రాలు సూర్యరశ్మి నుంచి సేకరించబడిన శక్తితో నడుస్తాయి. 3వ స్పుత్నిక్ సంకేతాలు 835 మైళ్ళ కేపుపైన రికార్డు చేయబడినవి కేప్ రికార్డింగ్ పరికరాలు, తదితర సమాచార సేకరణ పరికరాలు మాస్కోలో భద్రపరచబడినవి.

నగరంలో గృహ పరిశ్రమల స్థాపన

సూచనలకోసం విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 4

నిరుద్యోగులకు పని కల్పించటానికి గాను నగరంలో లఘు పరిశ్రమలను, గృహ పరిశ్రమలను నెలకొల్పటానికి గల అవకాశాలను పరిశీలించటానికి హైదరాబాద్ కార్పొరేషన్ ఒక ఉప సంఘాన్ని నియమించినది,

గృహ పరిశ్రమలను నెలకొల్పటం నిమిత్తంలో ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు తమ తమ ప్రతిపాదనలను పంపి, ఒక సమగ్ర పథకాన్ని రూపొందించటంలో తోడ్పడవలసిందిగా ఉపసంఘం నేడొక విజ్ఞప్తి చేసినది.

590 గ్రామాలలో రాబీ ఉద్యమం

గుంటూరు కలెక్టర్ వివరణ

గుంటూరు, అక్టోబరు 4

గుంటూరు జిల్లాలోని 590 గ్రామాలలో అక్టోబరు 10వ తేదీ నుంచి రాబీ ఉద్యమం ప్రారంభించవలసి ఉన్నదని యీ లోజున యిక్కడ జరిగిన ఒక పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టర్ గారు తెలియచేశారు.

ఈ ఉద్యమానికి కావలసిన సిబ్బందీ, అధికార వర్గమూ నియమితమైనదనీ అయా గ్రామాలకు సరఫరా చేయవలసిన సల్ఫర్ (గంధకం) కలిపిన ధాన్యపు విత్తులూ, రాగి, వరి, జొన్న విత్తులూ కేటాయించటం జరిగిందనీ కూడా ఆ సందర్భంలో అయన తెలియచేశారు

వ్యవసాయ శాఖ వద్ద ఉన్న వ్యవసాయపు పనిముట్లు అన్నీ ఆ ఉద్యమ సమయంలో రైతుల ఉపయోగార్థం యివ్వబడతాయని కూడా కలెక్టర్ గారు వెల్లడి చేశారు.

నగరంలో ఉపాధ్యాయుల వక్తృత్వ పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 4

హైదరాబాద్ నగరం దక్షిణ (బి) సర్కిల్ లోని పాఠశాలలోపాధ్యాయుల నిమిత్తం నేడిక్కడ తెలుగు వక్తృత్వం పోటీ జరుపబడింది. ఈ పోటీకి మొగల్‌పూర్ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆనంద్ రాజారామ్, సిటీ కళాశాలోపాధ్యాయుడు శ్రీ ఎన్ వెంకటేశ్వరరావు జడ్జీలుగా వ్యవహరించారు.

పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు వరుసగా ఆజంపూరా ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలోపాధ్యాయులకు శ్రీయుతులు కేపాచార్యులు ఎల్.ఎన్. శాస్త్రి గారలకు లభించినవి. తృతీయ బహుమతి మొగల్‌పురా మాధ్యమిక పాఠశాలోపాధ్యాయులు శ్రీ జి. మల్లయ్య గారికి లభించినది.

ఆల్జీరియా భవితవ్యం

డిగాల్ ప్రణాళికపై ఫర్హత్ అబ్బాస్ మౌనం

కైరో, అక్టోబరు 4

ఆల్జీరియాకు సంబంధించి ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగాల్ నిన్నటి దినం ప్రకటించిన పంచవర్ష ప్రణాళికపై ఎట్టి వ్యాఖ్యానం చేయదలుచుకో లేదని స్వతంత్ర ఆల్జీరియా ప్రభుత్వ ప్రధాని శ్రీ ఫర్హత్ అబ్బాస్ నేడు అన్నారు.

అయితే, డిగాల్ ప్రసంగంలో కొత్త విశేషం ఏమీ లేదని ఆల్జీరియా జాతీయ విమోచన సంస్థ సభ్యులు వర్గాల వారు అన్నారు.

ఆల్జీరియా కోరుతున్నది స్వాతంత్ర్యమేనని, స్వాతంత్ర్యం ఇవ్వబడనంత వరకు యుద్ధానికి స్వస్తి చెప్పటం అన్నది జరగదని పై వర్గాల వారు అన్నారు

దిచ్చుపల్లి గణపతి ఉత్సవాలు

దిచ్చుపల్లి, నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 4

నిజామాబాద్ జిల్లా దిచ్చుపల్లి గ్రామంలో గత నెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు వైభవోపేతంగా గణపతి ఉత్సవాలు జరిగినవి. హరికథలు పురాణ శ్రవణాలు. నాటకాలు ఇత్యాది కార్యక్రమాలు విజయవంతంగా జరిగినవి. ఉత్సవ కార్యకలాపాలను శ్రీరామ భజనమండలి నిర్వహించినది. చివరిరోజున అన్నదానం జరిగినది

న్యూఢిల్లీ, అక్టోబర్ 4

ఢిల్లీ వరకు ఉన్న ప్రధాని నెహ్రూ సిగరహోన్నికదారుని అమెరికా రాయబారి శ్రీ ఎర్స్కిన్ బంకర్ నేడు ప్రధాని నెహ్రూకు బహూకరించారు పటిని ఒక అమెరికన్ ఫుల్ బ్రైట్ ప్రొఫెసర్ చెక్కారు.

ఫార్మోజా ప్రాంతంలో యుద్ధ విరమణ

అవకాశం లేదు

కోమింటాంగ్ రాయబారి ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 3

ఫార్మోజా జలసంధిలో యుద్ధవిరమణ జరిగేఅవకాశం ఉన్నదని తన అంతమాత్రం నమ్మకంలేదని నేషనలిస్టు చైనా రాయబారి శ్రీ జార్జి యే నేడిక్కడ ఒక రేడియో ఇంటర్వ్యూలో అన్నారు.

"ఆత్మగౌరవంగల ఏజాతీ తనసేనలు ప్రతిరోజు ప్రస్తుతం మాసేనలవలె శతఘ్ని కాల్పులకు గురిచేయబడుతూంటే యుద్ధవిరమణ జరగాలని కోరజాలదు" అన్నాడు శ్రీజార్జి.

తనకు తెలిసినంతవరకు, ఫార్మోజా ప్రభుత్వంపట్ల అమెరికాదిధానంలో ఎట్టి మార్పు రాలేదని శ్రీజార్జి అన్నాడు.

కోమింటాంగ్ ప్రభుత్వం క్విమోయ్, మట్సూదీవులలో "అంతమంది" సైనికులనుఉంచటం మూర్ఖత్వం తప్పించి వేరొకటి కాదని అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డలెస్ చేసిన ప్రకటనకై ఆయన ఎట్టి వ్యాఖ్యానం చెయ్యలేదు.

ఫామాగుస్టాలో దౌర్జన్యాలు

బోసియా, అక్టోబర్ 4

ఫామాగుస్టాలో నిన్న సాయుధులైన ఇద్దరు వ్యక్తులు ఒక బ్రిటిష్ సైనికుని భార్యను చంపివేసి, మరో వ్యక్తిని తీవ్రంగా గాయపరచిన ఫలితంగా నిన్న రాత్రి బ్రిటిష్ దళాలకు చెందిన వాళ్లు రెండెమెటు ఫామాగుస్టాను తమ స్వాధీనం చేసుకున్నవి

ఈ సాయుధ వ్యక్తులను పట్టుకొనటానికి జరిగిన ప్రయత్నంలో ఒక బాలిక కాల్పబడి స్పృహ తప్పినది. ఒక బ్రిటిష్ సైనికుడికి పొరపాటున తుపాకి గుండు తగిలినది. వీరిద్దరూ తర్వాత ఆస్పత్రిలో మరణించారట. ఈ వెతుకులాటలో గాయపడిన అనేక మంది గ్రీక్ సైప్రియట్లను ఆస్పత్రిలో చేర్చారట. వీరిలోనుంచి ముగ్గురు "చస్తున్నారని" ఆస్పత్రి అధికారులు తెలిపారు.

మిరపకాయ వరుగు ఎగుమతికి లైసెన్సులు

బొంబాయి, అక్టోబర్ 3

రాష్ట్ర ప్రభుత్వాలు లేక సిఫారసు చేయబడిన సహకార సంఘాలకు మిరపకాయ వరుగు ఎగుమతి చేయటానికి 1959 మార్చి నెలాఖరు వరకు నిర్బంధంగా లైసెన్సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినది.

నేడే చూడండి
8-30, 6-30, 9-30 గంటలకు
అత్యద్భుతమైన దక్షిణాది వినోదాత్మకమైన చిత్రమని ప్రశంసల నందుకుంటున్నది

దేవర్ ఫిల్మ్స్ (మద్రాస్) వారి
మత్వాలా (హిందీ)
నటీనటులు: అంజలీదేవి, రంజన్, ఎమ్.కె. రాధా, ఇ.వి, సరోజ, ఉమ
ప్రభాత్-హైదరాబాద్
(Bahar) -చమియా రిలీజ్-

విజయవంతమైన 6 వ వారం!
నూటికి 85 మంది భారతీయ స్త్రీలు ఈ చిత్రాన్ని చూచి పోషిస్తున్నారు...
ఆదర్శలోక సమర్పించు
తీర్థయాత్ర
(800 పుణ్య స్థలాలు గేవాకలర్‌లో చూడండి)

తారాగణం: మహిపాల్, జైమాల, హీరాలాల్
ప్యారెస్-హైదరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
(Tupix) -ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్-

నేడే చూడండి! నేడే చూడండి!!
పద్మిని పిక్చర్స్ వారి
* సుహాగ్ *
తారాగణం: టి. ఆర్. రాజకుమారి, జమున, శివాజీ గణేశన్
నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు
లిబర్టీ & యాకుత్‌మహల్
హైదరాబాద్
నేడు 3 ఆటలు: 8-30, 6.30, 9-30
(Cima) - చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ -

అక్టోబరు 10 న మ్యాటినీతో విడుదల!
విజ్ఞానాన్నొసగే భావగర్భితమైన సంగీత హాస్యరస చిత్రం
అనుపమవారి
అత్తా ఒక ఇంటికోడలే

నటీనటులు: జగ్గయ్య, రమణారెడ్డి రమణమూర్తి, పెకుమాళ్లు, గిరిజ, హేమలత, ప్రభ, సూర్యకాంతం
దర్శకత్వం: తిలక్
సాగర్ హైదరాబాద్ | చిత్రా సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్
(Cima) -పూర్ణా రిలీజ్-

ప్రహ్మాదమైన గేవాకలర్ తోను, నయనానందకరమైన డ్యాన్సులతోను, భయకంపితమైన సాహసకృత్యాలతోను, మధురమైన సంగీతంతో కనులపండువగా ఉన్న ఒక వినోదాత్మక చిత్రం...
ఫిల్మిస్తాన్ సమర్పించు
హంభి కుచ్ కమ్ నహీ
తారాగణం:
అమితా, రంజన్, సుమిత్ర, పి. కైలాష్, మంజు, రామ్‌అవతార్, మిజ్జు, బాలకిషోర్, రాజేశ్వర్ సింగ్
నిర్మాత: రమేష్‌లాల్ చేశాయ్ సంగీతం: ఎస్. డి. బాతిష్

దిల్ షాద్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్
(cima) ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
— ఫిల్మిస్తాన్ రిలీజ్ —